విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily




సంపుటి : 4 సంచిక :43 ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ సోమవారం 6 జూలై 2026 పేజీలు : 08 వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

## చంద్రబాబు హయాంలో
# పోలీసు వ్యవస్థ ప్రమాదకరం



- చంద్రబాబు హయాంలో పోలీసు వ్యవస్థ ప్రమాదకరంగా మారిందని జగన్ విమర్శ
- రాజకీయ ప్రత్యర్థులను అణచివేసేందుకే ఈ ధోరణి అని ఆరోపణ
- నిజమైన నేరాలను వదిలేసి సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెడుతున్నారని ధ్వజం
- ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని, రాజ్యాంగ హక్కులను కాలరాయడమేనని వ్యాఖ్య



## అయోధ్య రామమందిర విరాళాల కేసులో దోషులకు కఠిన శిక్ష పడాలి

- అయోధ్య రామ మందిర విరాళాల దుర్వినియోగం కేసు
- బీజేపీ- ఆర్ఎస్ఎస్‌పై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- ప్రతిపక్ష నేతల్ని విచారించాలని డిమాండ్ చేస్తున్న వీహెచ్‌పీ

## ఎన్ని అడ్డంకులు సృష్టించినా
# అభివృద్ధి ఆగదు

- ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే గొడ్డలి పార్టీ లక్ష్యం
- ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసేవారికి గొడ్డలి పార్టీ ఫండింగ్ చేస్తోంది
- నాతో పాటు పవన్‌ను దూషించే వారి వెనుక వైఎస్సార్సీపీ ఉంది
- మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు చిట్ చాట్
- గొడ్డలి పార్టీ హింస, బూతులను నమ్ముకుందని ఫ్యాక్షన్, రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తోంది



**అమరావతి**

గొడ్డలి పార్టీ నేతలు ప్రత్యేకంగా ఫండింగ్ చేసి మరీ ప్రభుత్వంపై నిత్యం దుష్ప్రచారం చేయిస్తున్నారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. తనతో పాటు పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేసేందుకు కొన్ని సామాజిక మాధ్యమాలకు పెద్ద ఎత్తున ఫండింగ్ ఇస్తున్నారని ఆరోపించారు. గొడ్డలి పార్టీ హింస, బూతులను నమ్ముకుందని ఫ్యాక్షన్, రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తోందని సీఎం ధ్వజమెత్తారు. మూడు రోజులుగా కుప్పంలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి స్వగృహంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు

వివరాలు 2లో..

## కియా లాంటి మరిన్ని సక్సెస్ స్టోరీల కోసం
# ఎదురు చూస్తున్నాం




- కొరియాలో మంత్రి నారా లోకేశ్
- కొరియాలో నారా లోకేశ్ పర్యటన
- సియోల్ లో తెలుగు ఎన్నారైలతో భేటీ
- భారత్‌లో దక్షిణ కొరియాకు ఏపీ నమ్మకమైన భాగస్వామి అని హామీ
- ప్రవాసాంధ్రులంతా ఏపీకి బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని పిలుపు
- స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ (3ఎ) మోడల్‌తో పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని వెల్లడి
- బలమైన రాష్ట్రాలతోనే బలమైన భారత్ సాధ్యమన్న లోకేశ్

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో కియా మోటార్స్ సాధించిన విజయం ఒక ఆదర్శమని, అలాంటి మరిన్ని విజయగాథలను సృష్టించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఏపీ ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఐటీ, సెమీకండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఏ రంగంలోనైనా కలిసి పనిచేసేందుకు ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని, భారత్‌లో దక్షిణ కొరియాకు అత్యంత నమ్మకమైన భాగస్వామిగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. తన కొరియా పర్యటనలో భాగంగా ఆదివారం సియోల్‌లో జరిగిన తెలుగు డయాస్పోరా సమావేశంలో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "కియా తమ ఫ్యాక్టరీ కోసం స్థలాన్ని అన్వేషిస్తున్నప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే స్పందించి, పారదర్శక విధానాలతో వేగవంతమైన

వివరాలు 2లో..



## రామమందిర విరాళాల దోపిడీకి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లే బాధ్యత వహించాలి

- రామాలయ విరాళాల చోరీపై మండిపడ్డ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- ఈ దోపిడీకి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లే బాధ్యత వహించాలని డిమాండ్
- రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ మతాన్ని వాడుకుంటుంది
- ఎస్ఐఆర్, డీలిమిటేషన్‌ను వాడుకుంటూ బీజేపీ సర్కార్ 'ఓట్ చోరీ' చేయడానికి ప్రయత్నిస్తోంది

## గ్యాస్ సరఫరాపై అత్యవసర ఆంక్షలు ఎత్తివేత

- సహజవాయువు సరఫరాపై అత్యవసర ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేత
- హర్మూజ్ జలసంధి మీదుగా ఎల్ఎన్‌జీ నౌకల రాకపోకలు తిరిగి ప్రారంభం
- పశ్చిమాసియా సంక్షోభం కారణంగా మార్చి 9న ఈ ఆంక్షలు విధింపు
- తాజా నిర్ణయంతో పరిశ్రమలు, గ్యాస్ వినియోగదారులకు ఉపశమనం






## హర్మూజ్‌లో ప్రయాణించే నౌకలకు రుసుం..

- హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే నౌకలపై సేవా రుసుం వసూలు చేయనున్న ఇరాన్
- అమెరికాతో కుదిరిన 60 రోజుల ఉచిత ప్రయాణ గడువు ముగిశాక ఈ నిర్ణయం అమలు
- ఇవి టోల్ ఫీజులు కావని, భద్రతా సేవల కోసమే వసూలు చేస్తున్నామని వెల్లడి
- తమకు మద్దతిచ్చిన స్నేహ దేశాలకు రుసుములలో ప్రత్యేక రాయితీలు ఇస్తామని ప్రకటన

## అసంపూర్ణ బ్యారేజీతో
# అన్నదాతకు అవస్థలు



- వేల ఎకరాల్లో సాగు ప్రశ్నార్థకం
- 125 ఏళ్ల కిందట కృష్ణా జిల్లా వత్సవాయి మండలం పోలంపల్లి వద్ద మునేరు వాగుపై 10 లక్షలతో ఆనకట్ట
- 2004లో పోలంపల్లి ఆనకట్టకు ఆనుకుని బ్రిడ్జి కమ్ బ్యారేజీ నిర్మాణానికి శంకుస్థాపన

**అమరావతి**

బ్యారేజీ కట్టేస్తామంటూ హడావుడి చేశారు. నీరిచ్చి రైతులను ఉద్ధరిస్తామంటూ ఊదరగొట్టారు. ఆగమేఘాలపై పనులు ప్రారంభించి అర్ధాంతరంగా వదిలేశారు. ఫలితంగా మునేరు వరద వచ్చిన ప్రతిసారీ ఆనకట్ట దెబ్బతినడం వేల ఎకరాల్లో పంటలను ముంచెత్తడం! నాటి పాలకులు, అధికారులు తీసుకున్న అనాలోచిత నిర్ణయం నేటికీ శాపంలా వెంటాడుతోంది. అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని మిగుల్చుతోంది. 125 ఏళ్ల కిందట సర్ ఆర్థర్ కాటన్ ఉమ్మడి ఏపీలోని కృష్ణా జిల్లా వత్సవాయి మండలం పోలంపల్లి వద్ద మునేరు వాగుపై రూ.10 లక్షలతో ఆనకట్ట నిర్మించారు. అప్పట్లో నిర్మించిన లోలెవల్ బ్యారేజీ ఆధారంగానే ఇప్పటికీ పెనుగంచిప్రోలు, నందిగామ, వత్సవాయి మండలాల్లో 25 వేల ఎకరాలకు నీరు అందుతోంది. మునేరుకి ఏటా జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబర్‌లో భారీగా వరద వస్తూ ఉంటోంది. ఈ సమయంలో 10 టీఎంసీల నీరు కృష్ణా నది ద్వారా సముద్రంలో కలుస్తోంది.

వివరాలు 2లో..



## ఎన్నికల బరిలోకి ప్రశాంత్ కిశోర్

- బీజేపీ కంచుకోట నుంచి పోటీ
- బీహార్ బంకిపుర్ అసెంబ్లీ ఉపఎన్నికలో పోటీకి దిగుతున్న ప్రశాంత్ కిశోర్
- దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న నియోజకవర్గం ఇది
- కిశోర్‌కు మద్దతు ప్రకటించిన కాంగ్రెస్, ఆర్జేడీ నిర్ణయంపై ఉత్కంఠ
- జులై 30న పోలింగ్, ఆగస్టు 3న ఓట్ల లెక్కింపు

# అసంపూర్ణ బ్యారేజీతో అన్నదాతకు అవస్థలు

-మొదటిపేజీ తరువాయి

వృథాగా పోతున్న నీటిలో కనీసం ఒక ఎవీజ నీటిని నిల్వ చేసేలా 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జలయజ్ఞంలో భాగంగా పోలంపల్లి ఆనకట్టకు ఆనుకుని బ్రిడ్జి కమ్ బ్యారేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మొదట్లో రూ.5 కోట్లతో పనులు మొదలుపెట్టారు. డ్యాం నిర్మించే ప్రదేశం తెలంగాణ సరిహద్దులో ఉండటంతో రాకపోకలకు వీలుగా బ్యారేజీ కట్టాలని నిర్ణయించారు. ఎలాంటి ఉపయోగం లేకున్నా కృష్ణా - ఖమ్మం జిల్లాలను అనుసంధానం చేస్తామంటూ అంచనాలు భారీగా పెంచేశారు. ఈ అనాలోచిత నిర్ణయం అసలుకే ఎసరు పెట్టింది.



పొలాలను ముంచెత్తుతూ : రూ.35 కోట్లతో నాలుగేళ్ల పాటు పనులు చేశారు. కాంక్రీట్ డ్యాం, బ్యారేజీ నిర్మాణం, దానికి అనుసంధానంగా మట్టికట్ట నిర్మాణాన్ని తలపెట్టారు. అయితే బ్యారేజీకి 60 గేట్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా కేవలం 21 కానాలు నిర్మించారు. గేట్లు కూడా పెట్టకుండా మధ్యలో వదిలేశారు. ఇప్పుడు ఆ అరకొర బ్యారేజీ రైతుల పాలిట శాపంగా మారింది. ఏటా వరదలు వచ్చిన ప్రతిసారీ లక్షల క్యూసెక్కుల వరద నీరు మట్టికట్ట కారణంగా వెనక్కి తన్ని అటు తెలంగాణ, ఇటు ఆంధ్రావైపు పొలాలను ముంచెత్తుతోంది.

2012లో వచ్చిన భారీ వరదలకు కరకట్టకు తెలంగాణ వైపు 120 మీటర్ల గండి పడి 50 ఎకరాలకు పైగా సాగు భూములు కోతకు గురయ్యాయి. ఆ ప్రాంతంలో కొండలు లేకున్నా అనువుకాని ప్రదేశమైనా అనాలోచితంగా బ్యారేజీ నిర్మాణం చేపట్టడమే ఈ పరిస్థితికి కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రయోజనం శూన్యం : 125 ఏళ్ల నాటి పోలంపల్లి ఆనకట్ట బ్యారేజీ నిర్మాణం తర్వాత వరదల తాకిడికి బలహీనపడింది. చాలా వరకు కాంక్రీట్ గోడ కొట్టుకుపోయింది. భారీ వరద నీటి వల్ల గండ్లు పడి ఊర్లకు ఊర్లను ముంచెత్తుతోంది. నీరు తెలంగాణ వైపు మళ్లకుండా ప్రధాన కాలువ వైపు వచ్చేలా రైతులు చందాలు వేసుకుని మునేరులో నిలువుగా మట్టి, రాళ్లతో కట్టలు ఏర్పాటు చేస్తున్నారు. అయితే వరదలు రాగానే కట్టలు కొట్టుకుపోవడంతో ప్రయోజనం శూన్యం.

సమస్య పరిష్కరించాలంటే ఆనకట్ట బాగు చేయటానికి ముందే అవసరం లేని బ్యారేజీని తొలగించాలని గండ్లు పూడ్చాలని రైతులు కోరుతున్నారు. పాత లోలెవల్ బ్యారేజీని పటిష్టం చేయాలంటున్నారు.

# రాజధాని చుట్టూ మరోసారి రగడ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అంశం మరోసారి రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చగా మారింది. రాజధాని అభివృద్ధిని వేగవంతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుండగా, ప్రతిపక్షం నుంచి వస్తున్న రాజకీయ వ్యాఖ్యలు కొత్త చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా రాజధాని భవిష్యత్తుపై వస్తున్న ప్రకటనలు పెట్టుబడిదారులు, వ్యాపార వర్గాలు, ప్రజల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ) అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో నిలిచిపోయిన అనేక అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించడంతో పాటు, దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నాలు ప్రభుత్వం కొనసాగిస్తోంది. మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య కేంద్రాలు, విద్యా సంస్థల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. అయితే ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన "మావిగన్" వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు కారణమయ్యాయి. ఈ ప్రకటనతో రాజధాని అంశం మరోసారి ప్రధాన రాజకీయ అజెండాగా మారింది. ఈ పరిణామాలు అమరావతి అభివృద్ధిపై ప్రభావం చూపే అవకాశం ఉందని కొందరు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా పెట్టుబడుల విషయంలో అనిశ్చితి నెలకొనే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. ప్రస్తుతం అమరావతిలో పరిశ్రమలు, ఐటీ సంస్థలు, వ్యాపార సంస్థలు పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయి. కానీ రాజధానిపై తరచూ రాజకీయ వివాదాలు కొనసాగితే కొంతమంది పెట్టుబడిదారులు నిర్ణయాలు వాయిదా వేసే పరిస్థితి ఏర్పడవచ్చని పరిశీలకులు చెబుతున్నారు. పెట్టుబడులకు స్థిరమైన వాతావరణం చాలా అవసరమని వారు సూచిస్తున్నారు. రియల్ ఎస్టేట్ రంగంపై కూడా ఈ తరహా రాజకీయ చర్చల ప్రభావం ఉండొచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో రాజధాని అంశంపై వచ్చిన వివిధ నిర్ణయాల కారణంగా నిర్మాణ రంగం మందగించిన పరిస్థితులు కనిపించాయి. ప్రస్తుతం తిరిగి నిర్మాణ కార్యకలాపాలు వేగం పుంజుకుంటున్న సమయంలో మరోసారి అనిశ్చితి ఏర్పడితే అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రభావం పడే అవకాశాన్ని కొందరు ప్రస్తావిస్తున్నారు. అమరావతి పరిసర ప్రాంతాల్లో వ్యాపార కార్యకలాపాలు కూడా క్రమంగా విస్తరిస్తున్నాయి. కొత్త సంస్థలు, సేవా రంగ సంస్థలు, వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమవుతున్నాయి. ఇలాంటి సమయంలో రాజకీయ ప్రకటనలు వ్యాపార నిర్ణయాలపై ప్రభావం చూపకుండా ప్రభుత్వం విశ్వాసాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, ప్రజల్లో నమ్మకాన్ని మరింత బలపరిచే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయనే సందేశాన్ని స్పష్టంగా చేరవేయడం, రాజధాని నిర్మాణంపై దీర్ఘకాలిక ప్రణాళికలను ప్రజలకు వివరించడం కూడా కీలకమని చెబుతున్నారు. మొత్తంగా చూస్తే అమరావతి అంశం కేవలం రాజకీయ చర్చకు మాత్రమే పరిమితం కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలతో ముడిపడి ఉంది. అందువల్ల రాజకీయ విభేదాల కంటే అభివృద్ధి, స్థిరత్వం, ప్రజల విశ్వాసానికి ప్రాధాన్యం ఇచ్చే నిర్ణయాలే రాష్ట్ర భవిష్యత్తుకు మరింత ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.



### విజయసాయిరెడ్డి సలహాలు

ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి వర్సెస్ మావిగన్ చర్చ తెరపైకి వచ్చింది. 2029 ఎన్నికల్లో మావిగన్ ఎజెండాతో ప్రజల్లోకి వెళతామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వ్యాఖ్యలతో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. కూటమి పార్టీలు కూడా అప్పుడు మూడు రాజధానులు, ఇప్పుడు మావిగన్ పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్నారని జగన్‌కు కౌంటర్ ఇస్తున్నాయి. తాజాగా అమరావతి వర్సెస్ మావిగన్ అంశంపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పందించారు. ఈ రెండు అంశాలపై తన అభిప్రాయాలను చెప్పుకొచ్చారు. టీడీపీ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మాత్రమేనని చెబుతోందని.. వైఎస్సార్‌సీపీ మావిగన్ అంటోందని.. ఒక బాధ్యత కలిగిన ఒక పౌరుడిగా రెండు రాజకీయపార్టీలు చేస్తున్న భిన్న అర్థరహిత వాదనలు చూసిన తర్వాత తన అభిప్రాయాలను అందరితో పంచుకుంటున్నాను అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిని ఎక్కడ ఏర్పాటుచేయాలనే అంశంపై గతంలో శివరామకృష్ణన్ కమిటీ ఇచ్చిన నివేదికను వీరంతా ఎందుకు పక్కన పెట్టారని ప్రశ్నించారు విజయసాయిరెడ్డి. 2014లో రాష్ట్ర విభజన జరిగిందని.. 12 ఏళ్లు అవుతున్నా సరే ఇంకా రాజధాని ఎక్కడ ఉండాలనే చర్చ జరుగుతోందని.. ఇది అందరూ సిగ్గుపడాల్సిన విషయమన్నారు. రాష్ట్రం విడిపోయిన 15 ఏళ్ల తర్వాత.. అంటే 2029లో మరోసారి సార్వత్రిక ఎన్నికలు రానున్నాయని.. ఆ ఎన్నికల్లో కూడా రాజధాని ఎక్కడ ఉండాలో ప్రజలు మరోసారి నిర్ణయించాలా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో రాజధాని పేరుతో చేస్తున్న ఈ పొలిటికల్ ఫుట్‌బాల్ మ్యాచ్‌ను ఆపేయాల్సిన బాధ్యత అన్ని పార్టీల మీదా ఉందా? లేదా? అన్నారు. అమరావతిలో మొదటి విడతలో ల్యాండ్ పూలింగ్‌కు రైతులకు భూములు ఇచ్చారని.. కానీ ఇప్పటికీ వారికి ప్లాట్లు అప్పగించలేదని, అసలు కేటాయింపులు చేయలేదని.. దీనిని ఎలా సమర్థించుకుంటారని.. లక్ష ఎకరాలు రాజధానికి ఏం చేసుకుంటారని ప్రశ్నించారు విజయసాయిరెడ్డి. వీజీటీఎం కాన్సెప్ట్ (విజయవాడ?గుంటూరు?తెనాలి?మంగళగిరి) విభజన చట్టంలోనే ఉందని.. ఈ ప్రాంతం అంతటికీ రాజధాని భవనాలను విస్తరిస్తే అందులో పోయేది ఏం ఉంటుందని ప్రశ్నించారు విజయసాయి. ప్రధానంగా రాజధాని నిర్మాణం పేరుమీద అవినీతి జరుగుతోందని.. కూటమి ప్రభుత్వం రాజధాని కోసం ఏకంగా రూ.50 వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నార విజయసాయి. అమరావతిలో జరుగుతున్న ప్రతి నిర్మాణంలో భారీగా నిర్మాణ వ్యయాన్ని పెంచి చూపించారని ఆరోపించారు. దీన్ని బట్టి రాజధానిలో అవినీతికి పథకం వేస్తున్నారని.. అందుకే అమరావతి అనే అందమైన పేరు పెట్టారన్నారు. అమరావతిని దేవతల రాజధాని అంటూ బ్రహ్మాండమైన అబద్ధపు బ్రాండింగ్ ఇచ్చారన్నారు. నేరుగా అధికారంలో ఉన్న వారు ఈ దేవతల రాజధాని బ్రాండింగ్ వాడుకుంటూ 25 నుంచి 30 శాతం డబ్బును లంచాలుగా తీసుకుంటున్నారని ఆరోపించారు. వాస్తవానికి అమరావతిలో ఉన్న అమరేశ్వరుడి ఆలయం, బుద్ధ విగ్రహం ఉన్న అమరావతికి.. ఇప్పుడు నిర్మాణం చేస్తున్న బిల్డింగులు ఉన్న ప్రాంతం 50 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. అమరావతి దైవ క్షేత్రం, కృష్ణమ్మ ప్రవహిస్తున్న క్షేత్రం అయితే.. ఈ అమరావతి అవినీతి పారుతున్న క్షేత్రం అని ఘాటుగా స్పందించారు.'అమరావతి బిల్డింగుల నిర్మాణానికి ఏకంగా రూ 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నప్పుడు అందులో 25?30 శాతం అవినీతికి ఆస్కారం కనిపిస్తున్నప్పుడు.. ఈ అవినీతిని మనమంతా ప్రజలుగా మొదట ప్రశ్నించాలి. అంటే ఇది దాదాపు 15 వేల కోట్ల లంచాల మేతకు వేసిన పథకం. మరి ఈ విషయాన్ని వదిలేసి మావిగన్ అనటం వల్ల ప్రయోజనం ఏమిటి? మరో మూడేళ్ళలో జరిగిపోయే నిర్మాణాలన్నీ ఏం చేద్దాం? రాజధానిని నిర్మించటం అంటే అవినీతికి బాగా ఆస్కారం ఉన్న బిల్డింగులు ఏ పార్టీ కట్టాలి... ఎంత కమీషన్లు కొట్టాలి అన్నది కాదు కదా?. కాబట్టి, అమరావతి పేరిట జరుగుతున్న అవినీతి యజ్ఞాన్ని ప్రజలందరి తరఫున ప్రశ్నిస్తూ, ఎస్కలేష న్‌కు సంబంధించిన పూర్తి వివరాలతో అవినీతిని సవాలు చేస్తూ త్వరలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాను' అంటూ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

# ఢిల్లీలో రూ.105 కోట్లతో సరికొత్త ఏపీ భవన్..!

**విజయవాడ :** దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టను చాటేలా సరికొత్త ఏపీ భవన్ నిర్మాణానికి రంగం సిద్ధమైంది. విభజన అనంతరం సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ భవన నిర్మాణ ప్రక్రియను కూటమి ప్రభుత్వం వేగవంతం చేసింది. అక్షరాలా రూ.105 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ నూతన భవనాన్ని నిర్మించనున్నారు. ఢిల్లీకి వచ్చే రాష్ట్ర పౌరులకు, ప్రజాప్రతినిధులకు మరియు అధికారులకు అత్యుత్తమ సేవలు అందించేలా, అన్ని రకాల అత్యాధునిక వసతులతో ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. ఈ నూతన ఏపీ భవనాన్ని సుమారు 2.5 లక్షల చదరపు అడుగుల భారీ విస్తీర్ణంలో నిర్మించనున్నారు. ఇది కేవలం ఒక అతిథి గృహంగానే కాకుండా, ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంబంధించిన పూర్తి స్థాయి పరిపాలన మరియు ఆతిథ్య కేంద్రంగా సేవలందించనుంది. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన దౌత్యపరమైన సమావేశాలు, పారిశ్రామికవేత్తలతో చర్చలు, మరియు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకునేలా ఇందులో కాన్ఫరెన్స్ హాళ్లు, వీఐపీ లాంజ్‌లు మరియు ప్రత్యేక కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రతిష్టాత్మక భవన నిర్మాణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన 'నేషనల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్' కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పగించింది. ప్రభుత్వ నిర్మాణ రంగంలో అంతర్జాతీయ ప్రమాణాలతో భవనాలను నిర్మించడంలో ఎన్‌బీసీసీకి మంచి గుర్తింపు ఉంది. ఈ కేంద్ర సంస్థ ఆధ్వర్యంలో ఎలాంటి లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలోనే అత్యంత నాణ్యతతో కూడిన హంగులతో ఈ నూతన ఏపీ భవన్ నిర్మాణం పూర్తి కానుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన 12 ఏళ్ల తర్వాత, ఢిల్లీలోని ఏపీ భవన్ ఆస్తుల పంపిణీకి సంబంధించి తెలంగాణ ప్రభుత్వంతో సాగిన సుదీర్ఘ వివాదానికి కూటమి ప్రభుత్వం స్వస్తి పలికింది. ఇరు రాష్ట్రాల మధ్య కుదిరిన చారిత్రాత్మక ఒప్పందం ప్రకారం.. ఏపీ వాటాగా వచ్చిన భూమిలోనే ఈ సరికొత్త భవనాన్ని నిర్మిస్తున్నారు.

## ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగదు

-మొదటిపేజీ తరువాయి

విస్తృతంగా జరుగుతున్నాయని ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్నడూ లేని విధంగా కుప్పం నియోజకవర్గానికి ప్రాజెక్టులు వస్తున్నాయని రోడ్లు, కమ్యూనికేషన్ సహా అన్ని రంగాల్లోనూ కుప్పానికి కనెక్టివిటీని పెంచుతున్నామన్నారు. త్వరలోనే సరికొత్తగా ముస్తాబైన అభివృద్ధి చెందిన కుప్పాన్ని ప్రజలు చూడబోతున్నారని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే హంద్రీనీవా కాలువ ద్వారా కుప్పం వరకూ కృష్ణా నీరు తెచ్చామని త్వరలోనే గాలేరు - నగరి ప్రాజెక్టును కూడా పూర్తి చేసి తీరుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ సంకల్పమన్నారు.

### ప్రణాళికలు సిద్ధం

అభివృద్ధి వికేంద్రీకరణ విధానంలో అన్ని ప్రాంతాలూ ప్రగతి సాధించేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. క్వాంటం, సెమీ కండక్టర్ల విభాగాల్లో భారీగా పెట్టుబడులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని వచ్చే డిసెంబరు నాటికి అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నట్లు సీఎం తెలిపారు. పరిశ్రమలే కాకుండా, పర్యావరణ పరిరక్షణ కోసం పచ్చదనానికీ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని చంద్రబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధితో ముందుకు వెళ్తుంటే కొందరు అడుగడుగునా అడ్డుపడుతున్నారన్నారని సీఎం మండిపడ్డారు.

### సిగ్గులేకుండా నీతులు

గత పాలకులు కంపెనీలకు భూములు ఇచ్చి వివాదాల్లోకి నెట్టారని ఒక్క వ్యక్తి లబ్ధి కోసం విలువైన భూములు, ఖనిజ సంపద బ్లాక్ అయ్యిందన్నారు. ఓబుళాపురంతో పాటు ఆన్‌రాక్ సంస్థలు కూడా ఈ తరహాలోనే తీవ్ర ఇబ్బందుల్లో పడ్డాయని ఆయన తెలిపారు. కంపెనీలను తరిమేయటం, పరిశ్రమల్ని పారిపోయేలా చేయటమే వైఎస్సార్సీపీ నాయకులు పనిగా పెట్టుకున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం కష్టపడి తీసుకు వచ్చిన ప్రతీ ప్రాజెక్టునూ తామే తెచ్చామని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. అదే పనిగా అసత్యాలు ప్రచారం చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. గత పాలకులు ఏజెన్సీ ప్రాంతాన్ని గంజాయి సాగుకు కేంద్రంగా మార్చేశారన్నారు. తిరుమల ప్రసాదాన్ని కల్తీ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వ్యక్తులు ఇప్పుడు సిగ్గులేకుండా నీతులు చెబుతున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు.

## కియా లాంటి మరిన్ని సక్సెస్ స్టోరీల కోసం ఎదురు చూస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

అనుమతులు ఇచ్చి నిజమైన భాగస్వామిగా నిలిచింది. ఫలితంగా ఏర్పాటైన కియా ప్లాంట్, కేవలం కార్ల తయారీ కేంద్రంగానే కాకుండా, వేలాది మందికి ఉపాధి కల్పించే ఒక పూర్తిస్థాయి ఆటోమొబైల్ ఎకోసిస్టమ్‌గా అభివృద్ధి చెందింది. ఈ ప్రయాణాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరిన్ని విజయాలు సాధించాలి" అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలోకి ప్రవేశించిందని లోకేశ్ వివరించారు. "ప్రస్తుతం ప్రపంచ పెట్టుబడిదారులు కోరుకుంటున్న వేగవంతమైన నిర్ణయాలు (స్పీడ్), పాలనా స్థిరత్వం (స్టెబిలిటీ), పెట్టుబడి తర్వాత నాణ్యమైన సేవలు (సర్వీస్) అనే 3ఎ మోడల్‌ను ఏపీ అనుసరిస్తోంది. ఈ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాలతో రాష్ట్రం పెట్టుబడిదారులకు నమ్మకమైన గమ్యస్థానంగా మారింది" అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్లని లోకేశ్ అభివర్ణించారు. "మీరు వెళ్లే ప్రతిచోట ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గాథను చెప్పండి. మా రాష్ట్రంలోని అవకాశాలు, వేగవంతమైన అనుమతులు, పారదర్శక పాలన గురించి వివరించి పెట్టుబడులు పెట్టాలని కోరండి" అని ఆయన పిలుపునిచ్చారు. దక్షిణ కొరియా అభివృద్ధి ప్రయాణం స్ఫూర్తిదాయకమని, శ్రమ, ఆవిష్కరణలతోనే దేశాలు అభివృద్ధి చెందుతాయని కొరియా నిరూపించిందని కొనియాడారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు తెస్తున్నామని, తద్వారా విద్యార్థులు ప్రపంచస్థాయి ఉద్యోగాలకు సిద్ధమవుతారని లోకేశ్ తెలిపారు. "బలమైన రాష్ట్రాలే బలమైన భారత్‌ను నిర్మిస్తాయని మేము బలంగా నమ్ముతాం. ప్రాంతీయ ఆకాంక్షలు, జాతీయ అభివృద్ధి ప్రణాళికలు కలిస్తేనే విజయం సాధ్యం" అని ఆయన అన్నారు. ఏపీఎన్ఆర్టీ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అందరం కలిసికట్టుగా పనిచేసి ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు, నివాసానికి అత్యుత్తమ ప్రదేశంగా మార్చుదామని, తద్వారా బలమైన ఏపీ, బలమైన భారత్‌ను నిర్మిద్దామని లోకేశ్ పిలుపునిచ్చారు.

## చంద్రబాబు హయాంలో పోలీసు వ్యవస్థ ప్రమాదకరం

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వంలో పోలీసు యంత్రాంగం అత్యంత ప్రమాదకరమైన దిశగా పయనిస్తోందని వైసీపీ అధినేత జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన 'ఎక్స్' వేదికగా చంద్రబాబు పాలనపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తనను ప్రశ్నించిన వారిని, రాజకీయంగా వ్యతిరేకించే వారిని అణచివేసేందుకు చంద్రబాబు పోలీసు వ్యవస్థను ఒక సాధనంగా మార్చుకుంటున్నారని, ఇది రాష్ట్రాన్ని పెను ప్రమాదంలోకి నెడుతోందని ఆరోపించారు. "చంద్రబాబు గారూ... రాష్ట్రానికి కావాల్సింది 'రౌడీ పోలీసింగ్' కానీ, 'జంగిల్ రాజ్' కానీ కాదు. ప్రజలకు భద్రత కల్పించే పరిపాలన, బాధితులకు న్యాయం చేసే వ్యవస్థ, చట్టం ముందు అందరూ సమానమే అని విశ్వసించే సమాజం కావాలి. రాజకీయ ఆదేశాలతో కాకుండా రాజ్యాంగబద్ధంగా పనిచేసే పోలీసు వ్యవస్థ మనకు అవసరం" అని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు. చంద్రబాబు తన దుర్మార్గపు పాలనతో రాష్ట్రవ్యాప్తంగా విష బీజాలు నాటారని, అవి క్రమంగా మొలకెత్తి విష వృక్షాలుగా మారుతున్నాయని జగన్ అభివర్ణించారు. పోలీసుల పనితీరును ప్రశ్నిస్తూ జగన్ పలు ఘటనలను ఉదహరించారు. "పిల్లలు కనపించకుండా పోతే దర్యాప్తులో వేగం ఉండదు. మహిళలపై నేరాలకు సంబంధించి ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యం. గిరిజన మహిళను వివస్త్రను చేసి కొట్టినా అరెస్టులు జరగవు. కానీ, సోషల్ మీడియాలో మిమ్మల్ని ప్రశ్నిస్తే మాత్రం కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం, చిత్రహింసలకు గురిచేయడం, నాన్-బెయిలబుల్ సెక్షన్లు ప్రయోగించడం వంటివి చేస్తారా?" అని జగన్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో నెల రోజుల క్రితం అదృశ్యమైన చిన్నారి జ్ఞానేశ్వరి కేసు, పెద్దాపురంలో మానసిక వికలాంగురాలిపై జరిగిన లైంగిక దాడి కేసు నమోదులో జాప్యం, నెల్లూరు జిల్లాలో మాజీ టీడీపీ కౌన్సిలర్ ఒక గిరిజన మహిళను వివస్త్రను చేసి దాడి చేసిన ఘటనను ఆయన ప్రస్తావించారు. సాయి కృష్ణ కస్టడీ మరణం, అతని మృతదేహం అదృశ్యం కావడం రాష్ట్రాన్ని కుదుపునకు గురిచేసిందని, అతని తల్లి అడిగే ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లేదని అన్నారు. క్రాంతి కుమార్ ఆత్మహత్య, అతను ఇచ్చిన మరణ వాంగ్మూలం, దాన్ని ప్రజలు సోషల్ మీడియాలో ప్రత్యక్షంగా చూడటం తీవ్రంగా కలచివేసిందన్నారు. గంగమ్మ, తిరుపతమ్మ కస్టడీ మరణాలు, పోలీసు వేధింపుల కారణంగా కళావతి ఆత్మహత్య చేసుకోవడం వంటి ఘటనలు రాష్ట్ర పోలీసు వ్యవస్థకు తీవ్ర అప్రతిష్టను తెచ్చిపెట్టాయని, అయినా మీ తీరు మారడం లేదని మండిపడ్డారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే చంద్రబాబు ఈ పంథాను ఎంచుకున్నారని జగన్ ఆరోపించారు. సాధారణ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయకుండా, ప్రతి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను ఆదేశించి సోషల్ మీడియా కార్యకర్తలపై నాన్-బెయిలబుల్ సెక్షన్లు పెట్టించి, వారి కేసులను వ్యవస్థీకృత నేరాలతో ముడిపెడుతున్నారని, ఇది అత్యంత ప్రమాదకరమైన ధోరణి అని హెచ్చరించారు. "ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వారిని భయపెట్టాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడమే అవుతుంది" అని జగన్ తెలిపారు. యూట్యూబర్, జర్నలిజంలో ఉస్మానియా యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్ అయిన కేవీఆర్‌ను ఎలాంటి చట్టపరమైన ప్రక్రియలు పాటించకుండా భారీ పోలీసు బలగంతో హైదరాబాద్ నుంచి తీసుకువచ్చి, అతను చేయని నేరాలకు ఎఫ్ఐఆర్‌లో ఇరికించి జైల్లో పెట్టడం అత్యంత దారుణమని జగన్ ఖండించారు. మరో యూట్యూబర్ రావణ్ విషయంలో నాలుగు వేర్వేరు కోర్టులు బెయిల్ మంజూరు చేసినా, విపరీతమైన అహంకారంతో మీ అనుచరులు నేరుగా పోలీస్ స్టేషన్లపై దాడి చేశారని, పోలీసులు మౌన ప్రేక్షకులుగా మిగిలిపోయారని ఆరోపించారు. "చంద్రబాబు గారూ... గతంలో మీరు, పవన్ కల్యాణ్, లోకేశ్, మీ పార్టీ నాయకులు ఉపయోగించిన పదాలు, అడిగిన ప్రశ్నలనే ఇప్పుడు ఈ వ్యక్తులు అడుగుతున్నారు. ఆ లెక్కన మీ మీద కూడా అవే కేసులు పెట్టాలి కదా? విమర్శించే వారిని నేరస్థులుగా చిత్రీకరించడం, చంపాలనే ఉద్దేశంతో పోలీస్ స్టేషన్లపై మీ వాళ్లను పంపడం, పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం ప్రజాస్వామ్యానికి ప్రమాద సంకేతాలు.

# రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి.

విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్.

**విజయనగరం, పెన్ సత్తా, జులై 05:**బొండపల్లి, పెదమానాపురం పోలీసు స్టేషనులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించి, పోలీసు స్టేషన్ల పరిసరాలను పరిశీలించారు. రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు. సిబ్బంది తో ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నియంత్రణకు పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రహదారి పై స్టాపర్లను జిగ్ జాగ్ పద్ధతిలో ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాల నియంత్రణకు కూడళ్లు, మలుపులు, స్కూల్ జోన్స్ వద్ద కాషనరీ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పశువులు, గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు ఆకస్మిక తనిఖీలను చేపట్టాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో గ్రామాలను సందర్శించాలని, గ్రామస్తులతో తరచూ మమేక మై, వారికి రహదారి భద్రత, మహిళల భద్రత, సైబర్ నేరాలు, హెల్మెట్ ధారణ పట్ల అవగాహన కల్పించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి అక్రమ రవాణ సమాచారాన్ని ప్రజలు డయల్ 100/112 కు అందించాలన్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులు, వృద్ధులు, మహిళలు పట్ల మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా విని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే బాధితుల పట్ల సామరస్యంగాను, నేరస్థులు పట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీసు సిబ్బందిని, అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. స్మార్ట్ పోలీసింగుతో ప్రజలకు మెరుగైన సేవలందించాలని, అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు. పోలీసు స్టేషను పరిధిలో ఎక్కువ సిసి కెమెరాలను అమర్చాలని, గస్తీ, జాతీయ రహదారిపై పెట్రోలింగును ముమ్మరం చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. మహిళలు, బాలలు, సైబరు, రహదారి భద్రత వట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, నిరంతరం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్లలో దర్యాప్తులో ఉన్న వివిధ కేసులు కేసు డైరీలను, రౌడీ షీట్స్ ను, రికార్డులను జిల్లా ఎస్పీ పరిశీలించి, ఆయా కేసుల్లో దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని, అధికారులకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ దిశా నిర్దేశం చేసారు. అనంతరం పోలీసు సిబ్బందితో టీ తాగుతూ మమేక మైన జిల్లా ఎస్పీ.







పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మమేకమై, వారితో కలసి స్నాక్స్, టీ సేవించి, వారిలో అధికారులు, సిబ్బంది అన్న తారతమ్యం లేదన్న భరోసాను కల్పించారు. సిబ్బంది సమస్యలను, వ్యక్తిగత అవసరాలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. విధి నిర్వహణలో భాగంగా పోలీసులు ప్రజలతోను, ఫిర్యాదు దారులతోను మర్యాదగా మాట్లాడాలని, పోలీసు ప్రతిష్టను ఇనుమటింపజేయాలన్నారు. పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తున్నామని, పోలీసు సిబ్బందికి వివాహ వార్షికోత్సవాలు, జన్మదినాలకు కుటుంబ సభ్యులతో గడిపేందుకు పర్మిషన్స్ మంజూరు చేస్తున్నామన్నారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే, వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. అనారోగ్య సమస్యలు, ప్రమాదాలకు గురైనపుడు కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం కోసం పోలీసు సిబ్బంది తప్పనిసరిగా హెల్త్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో బొబ్బిలి డీఎస్పీ ఆర్.గోవిందరావు, గజపతినగరం సిఐ సన్యాసి నాయుడు, ఎస్బి సిఐ ఏవీ లీలారావు, ఎస్సైలు యు.మహేష్, కళాధర్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పీజీఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్ రద్దు.

**అనకాపల్లి, పెన్ సత్తా, జూలై 05**: కలెక్టరేట్లో వారం వారం జరిగే పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) రెవెన్యూ క్లినిక్ వినతుల స్వీకరణ కార్యక్రమం తేదీ 06-07-2026 ( సోమవారం) రద్దైనట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి (డీఈఓ), ఈఆర్ఓ లతో కలిసి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని సమీక్షించడంతో పాటు వాటిని పర్యవేక్షించే నిమిత్తం, భారత ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.బి. జోషి, అనకాపల్లి జిల్లాను సందర్శించనున్నారు. సదరు కార్యక్రమంలో అధికార యంత్రాంగం నిమగ్నమై ఉన్నందున 06 వ తేదీన జరగాల్సిన పీజీఆర్ఎస్ ను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చేవారం యధావిధిగా పీజీఆర్ఎస్ ఉంటుందని కలెక్టర్ ప్రకటనలో స్పష్టం చేశారు.




# పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు.

- మండల వ్యాప్తంగా 2,400 యాంటీ రేబీస్ టీకాలు సిద్ధం చేసిన పశు సంవర్ధక శాఖ.
- ప్రాంతీయ పశు వైద్యశాలలో, వెటర్నరీ డిస్పెన్సరీలలో ఉచితంగా టీకాలు వేయడానికి ఏర్పాట్లు.
- మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్ 1962.
- పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరెక్టర్ డా.రామకృష్ణ కీర్తి.

**పరవాడ, పెన్ సత్తా, జులై 05**: ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా జులై 6 వ తేదీన పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు వేయనున్నామని పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరెక్టర్ డా.రామకృష్ణ కీర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరవాడ మండలంలో, ప్రాంతీయ పశువైద్యశాలలో, లంకెలపాలెం, వాడచీపురుపల్లి పశు వైద్యశాలల్లో ఉచితంగా టీకాలు వేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇందు కోసం పరవాడ మండల వ్యాప్తంగా 2,400 యాంటీ రేబీస్ టీకాలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1962 ను లేదా దగ్గర్లోని పశు వైద్యశాలలో గానీ, సమీప రైతు సేవా కేంద్రంలో గాని సంప్రదించాలని పశువుల పెంపకం దారులకు, రైతులకు, ప్రజలకు, పశువైద్యులకు సూచించారు. జూనోటిక్ వ్యాధులు అనగా పశు పక్ష్యాదులు నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులు గురించి, జూనోటిక్ రోగాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయడమే జూనోసిస్ డే ప్రధాన ఉద్దేశం.

జంతువుల నుండి మనుషులకి సంక్రమించే జూనోటిక్ వ్యాధుల ఆధారంగా, ప్రముఖ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ కుక్కకాటు బారిన పడిన ఒక పిల్లవాడికి టీకా మందు ఇచ్చి బ్రతికించిన రోజు ఇదే కావడం వలన జూలై 6 న ప్రపంచ వ్యాప్తంగా జూనోసిస్ దినోత్సవంగా జరుపుకుంటామని వివరించారు. సుమారు 180 రకాలకు పైబడిన వ్యాధులు పశుపక్ష్యాదుల నుండి మనుషులకు సంక్రమిస్తాయని పేర్కొన్నారు. ఈ జూనోటిక్ వ్యాధుల గురించి ప్రజలను అప్రమత్తం చేసి, జూనోటిక్ రోగాల బారిన పడకుండా చేయడమే ప్రపంచ జూనోసిస్ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ప్రాంతీయ పశువైద్యశాలలో జరిగిన సమీక్షా సమావేశంలో వాడచీపురుపల్లి పశువైద్యులు డా.పి.సురేష్ కుమార్, లంకెలపాలెం పశువైద్యులు డా.అనూష మట్టే,పశువైద్య సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు, గోపాలమిత్రలకు జూలై 6 న నిర్వహించే యాంటీ రేబీస్ టీకాలు వెయ్యడంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురుంచి అవగాహన కల్పించారు.

పశుపక్ష్యాదులతో మెలిగే పశువైద్యులు, రైతులు, వధశాల కార్మికులకు పెంపుడు జంతువులతో సన్నిహితంగా ఉండే వారికి ఎక్కువగా ఈ వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. ప్రధానంగా వీరికి రేబిస్, ఆంత్రాక్స్, బ్రుసుల్లోసిస్, క్షయ మొదలైన వ్యాధులు వచ్చే అవకాశముందన్నారు. ఇందులో రేబిస్ చాలా ప్రమాదకర మైన, ప్రాణాంతక మైన వ్యాధి అని తెలిపారు. జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ప్రజలకు పశుసంవర్ధక శాఖ సిబ్బంది అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. పశువుల పెంపకం దారులు, రైతులు ప్రజలు జూనోటిక్ వ్యాధుల పై అవగాహన పెంచుకొని, తగిన నివారణ చర్యలు తీసుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పరవాడ పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా.రామకృష్ణ కీర్తి ఒక ప్రకటనలో కోరారు.

# సీనియర్ నేషనల్ ఆక్వాటిక్ పోటీలకు జి.ధార్మిక శివాన్విత





**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 05:**స్విమ్మింగ్ ఫెడరేషన్ అఫ్ ఇండియా అధ్వర్యంలో డాక్టర్ టి.ఆర్. పారివేందర్ ఆక్వాటిక్ కాంప్లెక్స్, కట్టాంకులత్తూరు, చెన్నై లో ఈ నెల 7 నుండి, 12 వరకు జరుగు 79 వ సీనియర్ నేషనల్ ఆక్వాటిక్ ఛాంపియనషిప్ లో వాటర్ పోలో విభాగంలో అనకాపల్లి స్విమ్మింగ్ అసోసియేషన్ స్విమ్మర్ జి. ధార్మిక శివాన్విత ఎంపికైనది అని జిల్లా అసోసియేషన్ సెక్రటరీ దేముడు తెలిపారు. ఈమె గత కొన్నేళ్లు గా తన తండ్రి స్విమ్మింగ్ కోచ్ జి. మధు బాబు దగ్గర శిక్షణ పొందుతుంది. ఈ సందర్భంగా ధార్మిక ను సంస్కృతి గ్లోబల్ స్కూల్ అధినేత పి. సూర్యనారాయణ రెడ్డి, పలువురు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తు లో ఇలాంటి మరెన్నో పోటిల్లో పాల్గొని విజయం సాధించి, మరింత మంది క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముకు ప్రతినిధ్యం వహించేలా ప్రోత్సాహం అందివ్వాలని ఆకాంక్షంచారు.

## చాయ్ జిందగీ కేఫ్‌ను ప్రారంభించిన మంత్రి సవిత.

- తన వీరాభిమానులకు అండగా నిలిచిన మంత్రి సవిత.







**పెనుకొండ, పెన్ సత్తా, జులై 05:** పట్టణం లోని పార్టీ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన చాయ్ జిందగీ కేఫ్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత ఢ జౌళి శాఖల మంత్రి సవిత ప్రారంభించారు. తన వీరాభిమానులు శివ, లక్ష్మీకాంత్ స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో మంత్రి సవిత తన సొంత నిధులతో ఈ కేఫ్‌ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. తమను అభిమానించే వారి అభివృద్ధికి కూడా ఎల్లప్పుడూ అండగా ఉంటానని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ కేఫ్ విజయవంతంగా నడిచి శివ, లక్ష్మీకాంత్ కుటుంబాలకు మంచి ఆదాయం తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ.



**విశాఖపట్నం, పెన్ సత్తా, జులై 05:**విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో గల్లంతైన మత్స్యకారుల ఘటన పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్. అయన హుటాహుటిన ఫిషింగ్ హార్బర్‌కు చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘటన జరిగిన రాత్రి నుంచే జాయింట్ డైరెక్టర్ (మత్స్యశాఖ), నేవీ అధికారులు, జిల్లా కలెక్టర్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గల్లంతైన మత్స్యకారుల కోసం కోస్ట్ గార్డ్ నౌకలతో గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో సురక్షితంగా బయటపడిన ఓ మత్స్యకారుడి వీడియోను చూపిస్తూ, మిగిలిన వారిని కూడా క్షేమంగా రక్షించేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టిందని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే భార్య మాధవి, ఆర్ డి ఓ, జె డి, కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## ఏడవ రోజు జనసేన సంస్థాగత దరఖాస్తుల స్వీకరణ.





**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 05:**జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం లోని విజయ రెసిడెన్సీలో వివిధ సంస్థాగత కమిటీలకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఏడవ రోజు విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొని జనసైనికులు, వీరమహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సంస్థాగత బాధ్యతల కోసం దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు, పిఠాపురం మాజీ శాసనసభ్యులు పెండెం దొరబాబు దరఖాస్తులను పరిశీలిస్తూ అర్హత, నిబద్ధత, సేవాభావం కలిగిన కార్యకర్తలకు బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ పెండెం దొరబాబు ని సత్కరించి వెంకటేశ్వర స్వామి ప్రతిమతో పాటు అనకాపల్లి ప్రత్యేకత అయిన బెల్లంను బహూకరించారు.

## పిఏబిఆర్ డ్యామ్ లోని ఇన్ టేక్ వెల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం, పెన్ సత్తా, జూలై 05:** పిఏబిఆర్ డ్యామ్ లోని శ్రీరామిరెడ్డి ప్రాజెక్ట్ నుండి ఉరవకొండకు తాగునీటి సరఫరా చేసే ఇన్ టేక్ వెల్ ను ఆదివారం సాయంత్రం రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ తనిఖీ సమయంలో మోటార్లు ఆఫ్ లో ఉండటం, పైగా అక్కడ ఒక్క అధికారి కానీ, కనీసం ఒక్క వర్కర్ కానీ అందుబాటులో లేకపోవడంతో మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.?ప్రస్తుత ఎల్-నినో పరిస్థితులు, తీవ్రమైన నీటి ఎద్దడి ఉండి, డ్యామ్ లో నీరు ఉన్నప్పటికీ... ఉరవకొండకు నీటి సరఫరా చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఓఅండ్ఎం అధికారుల నిర్లక్ష్య ధోరణిపై మంత్రి మండిపడ్డారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో ఫోన్ ద్వారా మాట్లాడి సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి ఆదేశించారు. తాగునీటి విషయంలో ఇలాంటి అలసత్వాన్ని సహించేది లేదని, బాధ్యులపై తగు చర్యలు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు.

## రబీ సీజన్‌లో రాగుల సేకరణ విజయవంతం

- 2,472.750 మెట్రిక్ టన్నుల రాగుల కొనుగోలు
- జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**పెన్ సత్తా, జూలై 05:** :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాగుల సేకరణ కార్యక్రమం జిల్లాలోని 12 మండలాల్లో విజయవంతంగా పూర్తయింది. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో, జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో వివిధ శాఖల సమన్వయంతో కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రవాణా, మరియు చెల్లింపుల ప్రక్రియ అత్యంత సమర్థవంతంగా సాగింది.2,472.750 మెట్రిక్ టన్నుల రాగులు సేకరించబడ్డాయి.జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,015 మంది రైతుల నుండి ఈ కొనుగోళ్లు జరిగాయి.రాగుల సేకరణ ద్వారా రైతులకు సుమారుగా రూ. 12.08 కోట్లు చెల్లించడం జరిగింది. మొదట జిల్లాకు 1,500 మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యాన్ని కేటాయించారు.రైతుల డిమాండ్ మేరకు ప్రభుత్వం అదనంగా మరో 1,010 మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని పొడిగించింది.లారీల కొరత, ఇతర ఇబ్బందులు లేకుండా రికార్డు స్థాయిలో 2,472.750 మెట్రిక్ టన్నుల రాగులను సేకరించి లక్ష్యాన్ని చేరుకున్నారు.ప్రస్తుత రబీ మార్కెటింగ్ సీజన్ రాగుల కొనుగోలు ప్రక్రియ, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం జూన్ నెలాఖరుతో ముగిసింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను అధికారికంగా మూసివేసినట్లు అధికారులు తెలియజేశారు.గత ఏడాది (2025) సేకరించిన 735 మెట్రిక్ టన్నులతో పోలిస్తే, ఈసారి జాయింట్ కలెక్టర్ గారి వ్యూహాత్మక పర్యవేక్షణతో ఏకంగా 2,472.750 మెట్రిక్ టన్నుల రాగులను సేకరించారు. ఇది గత ఏడాదితో పోలిస్తే 1,737.750 మెట్రిక్ టన్నులు (దాదాపు 236 శాతం పైగా) అధికమన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన కొండూరు వేణుగోపాల్ రెడ్డి



**పెన్ సత్తా, జులై 05:** :చిలమత్తూరు మండలం చెరువుకిందపల్లి గ్రామంలో కామసాని గంగిరెడ్డి నూతన గృహప్రవేశం సందర్భంగా వైసిపి సోషల్ మీడియా జనరల్ సెక్రటరీ కామసాని విష్ణువర్ధన్ రెడ్డి ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హిందూపురం సీనియర్ నేత కొండూరు వేణుగోపాల్ రెడ్డి హజరై శుభాకాంక్షలు తెలిపారు.చిల మత్తూరు మండల నాయకుడు శెట్టిపల్లి జగన్మోహన్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ శుభసందర్భంగా గృహంలో ఆనందం, ఐశ్వర్యం, శాంతి నిండాలని కోరుకుంటూ వారు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# తల్లి అంత్యక్రియలకు నిందితుడికి అనుమతి.

- మానవత్వాన్ని చాటుకున్న జిల్లా ఎస్పీ.
- పోలీస్ యంత్రాంగానికి కుటుంబ సభ్యులు, గ్రామస్తుల హృదయపూర్వక కృతజ్ఞతలు.

**వి.మాడుగుల, పెన్ సత్తా, జూలై 05:** చట్టాన్ని అమలు చేయడం లోనే కాదు, ఆపదలో ఉన్నప్పుడు మానవత్వాన్ని చాటడం లోనూ తాము ఎప్పుడూ ముందే ఉంటామని అనకాపల్లి జిల్లా పోలీసులు మరోసారి నిరూపించారు. పిట్ ఎన్‌డిపిఎస్ చట్టం కింద విశాఖపట్నం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న నిందితుడు బుదిరెడ్ల కొండలరావు( ఉరఫ్ నాగు, బొక్క)కు తన తల్లి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు మానవతా దృక్పథంతో ఒకరోజు తాత్కాలిక బెయిల్ (పరోల్) మంజూరు చేయించడంలో అనకాపల్లి జిల్లా పోలీస్ యంత్రాంగం చూపిన చొరవ పై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

అనకాపల్లి జిల్లా, వి.మాడుగుల మండలం, ఎం.కోటపాడు గ్రామానికి చెందిన బుదిరెడ్ల కొండలరావు గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడిగా ఉంటూ, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు 2025 సంవత్సరం జూలై 14 న పిట్ ఎన్‌డిపిఎస్ చట్టం కింద అరెస్ట్ అయి విశాఖపట్నం సెంట్రల్ జైలులో రిమాండ్ అనుభవిస్తున్నాడు. కాగా, గత పది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో ఉన్న అతని తల్లి బుదిరెడ్ల పైడితల్లమ్మ (50 సం॥)శనివారం మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కన్నకొడుకు జైలులో ఉండటంతో ఆఖరి చూపుకు కూడా నోచుకోలేని దైన్య స్థితిలో ఆ కుటుంబం పుట్టెడు దుఃఖంలో మునిగిపోయింది. కన్నతల్లి చివరి చూపు కైనా కొడుకును తీసుకురావాలని కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు జిల్లా పోలీసులను ఆశ్రయించారు. పరిస్థితిని అర్థం చేసుకున్న వారు తక్షణమే ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కి, అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు కి నివేదించారు. పరిస్థితి యొక్క తీవ్రతను, కుటుంబం లోని మానవీయ కోణాన్ని గమనించిన ఎస్పీ వెంటనే స్పందించి, హుటాహుటిన రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు నివేదిక పంపారు.

జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవ, సిఫార్సు మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (రెవెన్యూ, ఎక్సైజ్ శాఖ) వెంటనే స్పందించి అత్యవసరంగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం, నిందితుడు బుదిరెడ్ల కొండలరావుకు ఒకరోజు పాటు తల్లి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు తాత్కాలిక విడుదల మంజూరు చేయబడింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, తగిన పోలీస్ భద్రత నడుమ బుదిరెడ్ల కొండలరావు ఆదివారం (జూలై 5న) ఎం.కోటపాడు గ్రామానికి చేరుకుని, తన తల్లి పైడితల్లమ్మ అంత్యక్రియలలో పాల్గొని అంతిమ సంస్కారాలు నిర్వహించాడు. ఈ కష్టసమయంలో కఠిన మైన చట్టపర మైన నిబంధనలు ఉన్నప్పటికీ, కేవలం మానవతా దృక్పథంతో అత్యంత వేగంగా స్పందించి,



కన్నకొడుకును ఆఖరిసారి చూసుకునే భాగ్యాన్ని కల్పించినందుకు ఎస్పీ తుహిన్ సిన్హా కి, అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు కి, పోలీస్ సిబ్బందికి బుదిరెడ్ల కొండలరావు కుటుంబ సభ్యులు, తండ్రి సైదు నాయుడు మరియు ఎం.కోటపాడు గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేసారు.

# పాఠశాలల్లో మాయమైన టేకు చెట్లను పట్టించుకోరా...?!



**పార్వతీపురం, పెన్ సత్తా, జులై 05:** జిల్లా లోని పాఠశాలల్లో మాయమైతున్న టేకు చెట్లను పట్టించుకోరా...? అని కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు ప్రశ్నించారు. గతంలో పార్వతీపురం మండలం లోని అడారు పాఠశాలలో 14 టేకు చెట్లు మాయమయ్యయిన విషయమై సంబంధిత విద్యాశాఖ, ఫారెస్ట్, రెవెన్యూ, పోలీస్ అధికారులు టేక్ చెట్లు దొంగలు పట్ల ఉదాశీనంగా వ్యవహరించడంతో పాఠశాలల్లో టేకు చెట్లు దొంగిలించే వారికి భయం లేకుండా పోయిందన్నారు. దీంతో మరింత తెగబడి ఇటీవల సీతానగరం మండలం మరిపివలస పాఠశాల ప్రాంగణంలో మూడు టేకు చెట్లు మాయమైనట్లు వార్తాపత్రికల్లో కథనాలు వెలువడ్డాయన్నారు. అయినప్పటికీ సంబంధిత విద్యా, ఫారెస్ట్, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గిన ఆయా శాఖాధికారులు టేకు చెట్ల దొంగల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోకపోవడంతో

- మరిపివలస పాఠశాలలో టేకు సెట్లు మాయం పై దర్యాప్తు నిర్వహించాలి
- టేకు చెట్ల దొంగల పట్ల ఫారెస్ట్ అధికారులు వృధా ఉదాశీనత వీడాలి.
- పోలీస్, రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలి.
- కాంగ్రెస్ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు డిమాండ్.

జిల్లాలో మళ్లీ ఆ సంఘటనలు పునరావృతం అవుతున్నాయన్నారు. అధికారుల ఉదాశీనత చూసి టేకు చెట్లు దొంగలు మరింత రెచ్చిపోయే ప్రమాదం ఉందన్నారు. అక్కడితో ఆగకుండా రాజకీయ పలుకుబడితో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. అటువంటి వారికి ఆదిలోనే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. కానీ జిల్లాలో ఆ పరిస్థితులు లేకపోవడం బాధాకరమన్నారు. ఆడారు పాఠశాల టేకు చెట్లు దొంగతనానికి సంబంధించి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకునే విషయంలో అధికారులు విఫలం అయ్యారని ఆరోపించారు. అది చూసిన దొంగలు మరిపవలస పాఠశాలలో చెట్లు దొంగిలించారన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పాఠశాల ల ఆవరణలో టేకు సెట్లు కనిపించే పరిస్థితి ఉండదన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు తాము పనిచేస్తున్నామన్న నమ్మకాన్ని కల్పించాలన్నారు. టేకు చెట్లు దొంగల పై దర్యాప్తు చేసి సంబంధం ఉన్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి, సిఐటియు

**అచ్చుతాపురం, పెన్ సత్తా, జులై 05:** మండలం సిఐటియు సమన్వయ కమిటీ సమావేశం మండల కన్వీనర్ కే. సోము నాయుడు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శంకర్, కార్యదర్శి ఆర్. రాము మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్ పరిశ్రమల్లో ధరల పెరుగుదలకు అనుగుణంగా కార్మికుల కనీసం వేతనం 26,000 ఇవ్వాలని ప్రతి ఐదు సంవత్సరాలకి వేతన సవరణ చేయాలని ఉన్నా 2007 నుండి కాంగ్రెస్, టిడిపి, వైసిపి, నేటి కూటమి ప్రభుత్వాలు కార్మికుల వేతనాలు పెంచలేదన్నారు. సుప్రీం కోర్టు కార్మికుల కు కనీస వేతనం 26,000 ఇవ్వాలని చెప్పినా నేటికీ అమలు చేయడం లేదని, కర్ణాటకలో 60 శాతం, తెలంగాణ రాష్ట్రం, నోయిడా ప్రాంతాల్లో వేతనాలు పెంచారన్నారు. మన ప్రాంతంలో ఉన్న బ్రాండ్ ఎక్స్, ఫార్మా, ఫెర్రో ఎల్లయిన్ ఇతర పరిశ్రమలలో, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం పథకం, వివోఏ, వీఆర్ఏ, పంచాయతీ, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచేంతవరకు పోరాటాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ జెడ్



కార్మికులు ఎల్ నర్సింగ రావు, సత్యనారాయణ, అంగనవాడి యూనియన్ నాయకులు నారాయణమ్మ, ఆశ నాయకులు మంగమ్మ, దుర్గ, మిడ్డే మిల్ సత్యవతి, వివో ఏ దేవుడమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ పట్టణ కన్వీనర్ శ్రీరాం యాదవ్ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సవిత**

**పెన్ సత్తా, జులై 05:** తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీరాం యాదవ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.మంత్రి క్యాంపు కార్యాలయంలో శ్రీరాం యాదవ్ తోపాటు నాయకులు సాయి ప్రసాద్ జన్మదినం కావడంతో వారి చేత కేక్ కట్ చేయించి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండూ నూరేళ్ళు ఆయూరారోగ్యలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు.కార్యక్రమంలో సగర కార్పొరేషన్ ఛైర్మన్ వెంకట రమణ యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య సోమందేపల్లి కన్వీనర్ వెంకటేష్ మాజీ కన్వీనర్ సిద్ధలింగప్ప కౌన్సిలర్లు గీత హనుమంతు గిరి నాయకులు రమణమ్మ త్రివేంద్ర బాబుల్ రెడ్డి షమూన్ నంజుండ సోము తదితరులు పాల్గొన్నారు.పెద్ద ఎత్తున ఆయన కార్యాలయం వద్దకు తరలి వచ్చి అభిమానులు శాలువాలు కప్పి సత్కరించారు.ఓ అభిమాని శ్రీరాం యాదవ్ పేరిట పాడిన పాటను సోషియల్ మీడియా వేదికగా ఆవిష్కరించారు.



# రూ.16 లక్షల సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయాన్ని 37 మంది లబ్ధిదారులకు అందజేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

- ఆరోగ్య ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుంది
- ప్రతి వినతిని బాధ్యతగా స్వీకరిస్తాం... ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తాం
- జనతా వారధిలో మంత్రి సత్యకుమార్ యాదవ్



**పెన్ సత్తా, జూలై 05:** :ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం, ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ సహాయాన్ని వేగంగా అందించడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతగా భావిస్తున్నానని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఆదివారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు మంత్రి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గానికి చెందిన మొత్తం 37 మంది లబ్ధిదారులకు రూ.16,00,447 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రమాదాలు, ఇతర ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఊరటనిస్తుందని మంత్రి పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు వైద్య చికిత్సల కోసం అప్పుల పాలవకుండా వారికి ప్రభుత్వం అండగా నిలవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.

ప్రజల సమస్యలను కేవలం వినడమే కాకుండా, వాటి పరిష్కారానికి వేగంగా స్పందించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని మంత్రి పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్సలకు దూరమవుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఒక పెద్ద భరోసాగా నిలుస్తోందన్నారు. ధర్మవరం నియోజకవర్గం నుంచి వచ్చే ప్రతి అర్హమైన దరఖాస్తును ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా మంజూరు అయ్యేలా తన కార్యాలయం నిరంతరం కృషి చేస్తోందని వివరించారు. ప్రజలకు ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం నిజమైన లబ్ధిదారులకు చేరుకోవాలన్నదే తమ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారికి ప్రభుత్వ సహాయాన్ని అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం అదే వేదికపై మంత్రి సత్యకుమార్ యాదవ్ జనతా వారధి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూజనతా వారధి వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నాం. ప్రజల విజ్ఞప్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, సాధ్యమైనంత వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. ప్రజలకు సేవ చేయడమే మా రాజకీయాల లక్ష్యం. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ అందుబాటులో ఉంటాం అని పేర్కొన్నారు.

## ఈరోజే బోరు వేయించుకోండి, శివాలయానికి నీటి సౌకర్యం కల్పించండి..ఎమ్మెల్యే అమిలినేని



**పెన్ సత్తా, జూలై 05:** :గుండిగానిపల్లి శివాలయానికి నీటి సౌకర్యం కల్పించాలని అని అడిగిన వెంటనే తన స్వంత డబ్బుతో బోరు వేయించడానికి ఒప్పుకున్న కళ్యాణందుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు. మేము అడగడం-అమిలినేని సురేంద్రబాబు వెంటనే ఒప్పుకోవడం- వెంటనే పనులు కూడా ప్రారంభించడం ఇలాంటి నైజం ఒక సురేంద్రబాబుకే సాధ్యమని నిరూపించారు. బ్రహ్మసముద్రం మండలం, గుండిగానిపల్లి గ్రామ పంచాయతీలో వేదావతి నది బొడ్డున ఉన్నటువంటి అతి పురాతమైన శివాలయంకు నీళ్ల సౌకర్యం కల్పించాలని అమిలినేని సురేంద్రబాబు ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సురేంద్ర బాబు వెంటనే బోరు వేయించుకొని నీళ్ల సౌకర్యం కల్పించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివాలయం ధర్మకర్త గంగాధర(వైస్సార్సీపీ మండల చేనేత విభాగ అధ్యక్షుడు) స్టేట్ డైరెక్టర్ నీలా స్వామిమాజి మార్కెట్ డైరెక్టర్ నాగిరెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడురామచంద్రప్ప,తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మారుతి, స్కూల్ కమిటీ చైర్మన్ శివతెలుగుదేశం పార్టీ కార్యకర్త మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ నాయకుడు తిప్పేస్వామి పాల్గొన్నారు.

## విద్యాలయాలంటే దేవాలయాలు.. ఇక్కడ రాజకీయాలు ఉండకూడదు





- విద్యాకానుక కిట్ల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత
- పేరూరు ఎంజేపి బాలుర గురుకుల పాఠశాలలో విద్యా కానుక కిట్ల పంపిణీ
- పదిలో 580మార్కులు సాధించిన వారికి రూ.10వేల ప్రదానం

**పెన్ సత్తా, జూలై 05:** విద్యాలయాలంటే దేవాలయాలని.. ఇక్కడ రాజకీయాలు ఉండకూడదన్నదే మా ప్రభుత్వ ఉద్దేశ్యమని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం పేరూరు మహాత్మా జ్యోతిబా పూలే బాలుర పాఠశాలలో ఆమె విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. ముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు కూడా పాల్గొన్నారు. గతంలో పాఠశాల అభివృద్ధికి తనవంతు లక్ష రూపాయలు ప్రకటించిన ఎమ్మెల్యే సునీత అందుకు సంబంధించిన నగదును అందజేశారు. ఆ తర్వాత విద్యార్థులకు ఎంజేపీ పాఠశాల సొసైటీ మొదటిసారిగా ట్రాక్ సూట్, ట్రాక్ షూస్ తో పాటు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కానుక కిట్లను అందజేశారు. విద్యార్థులకు అందించిన కిట్లను ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. ప్రతి ఒక్కరూ దీనిని జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. అనంతరం పేరూరు కు చెందిన రామాంజినేయులు పదవ తరగతిలో 580 కి పైగా మార్కులు సాధించగా రూ.10వేల చొప్పున పారితోషికం ప్రకటించారు. ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా విద్యార్థులకు ఆ నగదును అందజేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి కార్పొరేట్ కు ధీటుగా రాణించినందుకు వారిని అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ నసనకోట బాలికల పాఠశాల తరహాలోని ఇక్కడ కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ రెండు పాఠశాలలు జిల్లాకే కాకుండా రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలన్నదే తమ లక్ష్యమన్నారు. విద్య కోసం ఈ ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో లాగా రాజకీయాలకు తావు లేకుండా విద్యా కానుక కిట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. మండలంలో ఉన్న నాయకులు, వివిధ రంగాల్లో స్థిరపడిన వారు పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలి

- పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు వెళ్లండి
- ఏపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి



**పెన్ సత్తా, జూలై 05:** నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా డిసిసి అధ్యక్షుడు వై.మధు సూధన్ రెడ్డి అధ్యక్షతన అనంతపురం జిల్లా, నగర పార్టీ శ్రేణులతో స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి గణేష్ కుమార్ యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ ఏపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా నగర కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఏర్పాటు చేస్తూ పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీలో చేరికలు చేపడుతూ ప్రతి ఒక్కరు శ్రమించాలని అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసే దిశగా ఐక్యంగా ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేసుకునే దిశగా ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి నేతృత్వంలో ప్రతిఒక్కరు పార్టీ పిలుపు ఇచ్చే కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లాలని తెలిపారు. అదేవిధంగా దేశంలో నెలకొన్న పరిస్థితులను, ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వాలను ప్రశ్నించాలన్నారు. అలాగే యువత, విద్యార్థుల సమస్యలు పై గళాన్ని వినిపించాలన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో పార్టీ బిఎల్ఓ లు అప్రమత్తంగా ఉంటూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా పార్టీ శ్రేణులు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు దాదా గాంధీ, రాయదుర్గం ఇంచార్జ్ గౌనీ ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ఈరన్న, రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి గొల్ల బొజ్జప్ప, యన్ ఎస్ యు ఐ నరేష్, కుందుర్పి మండల కన్వీనర్ గౌని తిప్పేస్వామి, కుందుర్పి మండల ప్రధాన కార్యదర్శి హనుమంత రాయుడు, ఓబీసీ మండల చైర్మన్ గోపాల్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, కళ్యాణదుర్గం నాయకులు దాదాపిర్, తాడిపత్రి ఇంచార్జ్ సూర్యనారాయణ, గుంతకల్లు డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు ఫిరోజ్, ఆలం నవాజ్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మాలిక్, నబీ రసూల్, వలి, అనంతపురం నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజీ బషీర్ అహ్మద్, పిండి భాష, యూసుఫ్, నూరుల్లా, అబ్దుల్, నరసింహా రెడ్డి, జాకీర్, ఇర్షద్, బాబా, మసాలా రవి, రియాజ్, హసీనా, అయేషా, గౌసియా, చైతన్య, చరణ్, ఆదినారాయణ, రాయదుర్గం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్, వసంత్, మహబూబ్ భాష, రఫీ, జోసెఫ్, వసంత్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ రథసారథి జగన్ గత పాలనే భేష్ అంటూ ప్రజల్లో మార్పు కనిపిస్తోంది

వైసీపీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు బాకే హాబిబుల్లా



:అధికారం చేతిలో ఉంది కదా అని కూటమి నాయకులు చట్టాన్ని న్యాయాన్ని బేఖాతరు చేస్తూ సాగిస్తున్న అరాచక పాలనపై రాష్ట్ర ప్రజలు పూర్తిగా విసిగి పోయారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది బాకే హాబిబుల్లా విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత నిరంకుశ పాలన కంటే ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలను అందించి విప్లవాత్మక మార్పులు తెచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి గత పాలనే కోటి రెట్లు మేలని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని వారిలో స్పష్టమైన మార్పు మొదలైందని ఆయన అన్నారు. ప్రస్తుతం వైఎస్ జగన్ ఎక్కడ పర్యటించినా ఆయనను చూసేందుకు మద్దతు తెలిపేందుకు జనం తండోపతండాలుగా తరలిరావడమే ఇందుకు నిదర్శనమని ఆయన గుర్తుచేశారు. ?కూటమి రెండేళ్ల పాలన పచ్చి అబద్ధాలు పూర్తి వైఫల్యాలతో సాగిందని హాబిబుల్లా మండిపడ్డారు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను పక్కన బెట్టేసి, 'రెడ్ బుక్' అంటూ పాలన సాగిస్తూ వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడమే ఈ ప్రభుత్వ దినచర్యగా మారిందని హాబిబుల్లా విమర్శించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితులలో రాష్ట్ర ప్రజలు సంక్షేమ రథసారథి వైఎస్ జగన్ గత పాలనా వైభవాన్ని గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు.గత జగన్ ప్రభుత్వంలో ?2019 లో మహమ్మారి కరోనా విజృంభించిన సమయంలో ముఖ్యమంత్రి హోదాలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజల మధ్యకు వెళ్లి వారి ప్రాణాలను కాపాడేందుకు జగన్ అహర్నిశలు కృషి చేశారని హాబిబుల్లా కొనియాడారు ఒకవైపు సంక్షోభాన్ని ఎదుర్కొంటూనే మరోవైపు ఎన్నికల వాగ్దానాలను నిరంతరాయంగా నెరవేర్చిన ఘనత జగన్ దేనన్నారు.

??లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి ?దేశంలోనే ఎక్కడా లేని విధంగా గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి పేద ప్రజల ముంగిటకే అనేక సంక్షేమ ఫలాలు ప్రభుత్వ సేవలను అందించారని హాబిబుల్లా తెలిపారు. ఇక ?రాయలసీమకు శాశ్వత న్యాయం జరగాలనే సంకల్పంతో శ్రీబాగ్ ఒప్పందాన్ని గౌరవించి కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు జగన్ తన పాలనలో గట్టి చర్యలు చేపట్టారు.?సీమ కరువు నివారణే ధ్యేయంగా రాయలసీమ ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేసి పనులు వేగంగా పూర్తి కావడానికి నిధులను కేటాయించిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని బాకే హాబిబుల్లా స్పష్టం చేశారు.?గత రెండు సంవత్సరాల పాలనలో అన్ని రంగాల్లోనూ పూర్తిగా విఫలమైన ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తమ ఓటు ద్వారా కూటమి ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పడం ఖాయమని బాకే హాబిబుల్లా హెచ్చరించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మిస్తాం.. ఎమ్మెల్యే పరిటాల సునీత

- పీఎం ఆవాస్ యోజన పథకంపై అధికారులతో సమావేశం
- 11వేల మంది లబ్ధిదారులను ప్రాథమికంగా గుర్తింపు
- పథకంలో పొరపాట్లకు తావివ్వొద్దని అధికారులకు ఎమ్మెల్యే సూచన



**పెన్ సత్తా, జూలై 05:** :అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంపై సమీక్ష చేశారు. ఇప్పటి వరకు ఇళ్లు లేని వారు ఎంత మంది ఉన్నారు.. ఎంత మంది దరఖాస్తు చేసుకున్నారు.వంటి అంశాల గురించి ఆరా తీశారు. రాప్తాడు నియోజకవర్గంలోని 6మండలాల్లో సుమారు 11వేల మంది లబ్ధిదారులను ప్రాథమికంగా అర్హులుగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ సూచనల మేరకు గ్రామసభలు నిర్వహించి.. లబ్ధిదారులను గుర్తించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత సూచించారు. ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మించే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎక్కడా పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు. గత ప్రభుత్వంలో లాగా ఎక్కడా పార్టీలు చూడమని.. అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఇళ్లు లేని వారు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రధానమంత్రి మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత వివరించారు.

# రామమందిర విరాళాల దోపిడీకి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లే బాధ్యత వహించాలి

అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లే కారణమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. అధికారాన్ని నిలుపుకోవడానికి ఎస్ఐఆర్, డీలిమిటేషన్‌ను వాడుకుంటూ బీజేపీ సర్కార్ 'ఓట్ చోరీ' చేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని వాడుకోవడమే కాకుండా, ఎన్నికల అవకతవకల ద్వారా ప్రజాస్వామ్య సంస్థలను కూడా బలహీనపరుస్తోందని మండిపడ్డారు. కర్ణాటకలోని చిక్కబళ్లాపురలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మల్లికార్జున ఖర్గే ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేంద్రంలోని అధికార ఎన్‌డీఏ సర్కార్‌పై తీవ్ర విమర్శనాస్త్రాలు సంధించారు. "అయోధ్యలో దేవుడి పేరుతో ఎంత దోపిడీ జరుగుతోందో మీరు చూశారు. అయోధ్యలో ఏం జరిగింది? పేదవాళ్లు విరాళాలను దుర్వినియోగం చేశారా? దళితులు చేశారా? రైతులు చేశారా? ఎవరూ కాదు. ఆర్ఎస్ఎస్, బీజేపీలతో సంబంధం ఉన్నవారే ఈ దోపిడీ చేశారు. అయోధ్య రామ మందిరంలో సుమారు రూ. 20,000 కోట్ల విలువైన ఆస్తులను దోచుకున్నారు. రామ మందిరానికి విరాళంగా ఇచ్చిన బంగారం, వెండి, చివరికి ఇటుకలను కూడా దోచుకున్నారు. ప్రతిరోజూ దేవుడి నామం జపిస్తారు. కానీ దేవుడి పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారు. "



**పాలనపై కాకుండా ఎన్నికలపైనే బీజేపీ దృష్టి : ఖర్గే**

బంగాల్, మహారాష్ట్ర, హరియాణా, అసోం వంటి రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ద్వారా బీజేపీ 'ఓట్ చోరీ'కి పాల్పడిందని ఖర్గే ఆరోపించారు. అధికారంలో కొనసాగడానికి కమలం పార్టీ రాజ్యాంగబద్ధ సంస్థలను దుర్వినియోగం చేస్తోందన్నారు. బీజేపీ/ఆర్ఎస్ఎస్ ఓట్లను చోరీ చేస్తున్నాయని దుయ్యబట్టారు. దేవుడి సంపదను దోచుకుంటున్నాయని విమర్శించారు. ఇటువంటి దుర్వినియోగాన్ని నివారించడానికి బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు, ఒకే దేశం- ఒకే ఎన్నిక బిల్లు వంటి వాటిని సభ ముందుకు తీసుకురావాలని బీజేపీ చూస్తోందన్నారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, ఆహార భద్రతా చట్టం వంటి సంక్షేమ చర్యలను ఎన్‌డీఏ సర్కార్ బలహీనపరుస్తోందని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం పరిపాలనపై కాకుండా కేవలం ఎన్నికలపైనే దృష్టి సారిస్తోందని ఎద్దేవా చేశారు.

"రాబోయే వర్షాకాల సమావేశాల్లో బీజేపీ డీలిమిటేషన్ బిల్లును తీసుకురావాలనుకుంటోంది. డీలిమిటేషన్ ద్వారా తమకు అనుకూలమైన రీతిలో పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాలను మార్చాలనుకుంటోంది. బీజేపీ ఇప్పటికే అసోంలో డీలిమిటేషన్ చేసింది. ఇప్పుడు దేశవ్యాప్తంగా దీనిని అమలు చేయాలని చూస్తోంది. కాంగ్రెస్ ఒకసారి దీనిని వ్యతిరేకించి, దానిని ఉపసంహరించుకునేలా బీజేపీని ఒత్తిడి చేసింది. అంబేద్కర్ ఆధునిక భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు రూపశిల్పి. బాబాసాహెబ్ అంబేద్కర్ 140 కోట్ల మంది భారతీయుల తలరాతను రాశారు. ఆయన లేకపోయి ఉంటే దళితులకు రాజకీయ హక్కులు, విద్య, ప్రాతినిధ్యం లభించేవి కావు. అంబేద్కర్ వల్లే ప్రతి భారతీయుడికి ఓటు హక్కు లభించింది. రాజ్యాంగ విలువలు బలహీనపడితే ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం ప్రమాదంలో పడుతుంది. రాజ్యాంగాన్ని ప్రజలు పరిరక్షించాలి. ఏ పేదవాడూ ఆకలితో ఉండకూడదనేది మన లక్ష్యం కావాలి. ప్రజలకు పని, ఆహారం, గౌరవం ఇవ్వాలి. కానీ బీజేపీ కేవలం ఓట్ల గురించే ఆలోచిస్తోంది"

**విరాళాల చోరీపై మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు : మాణికం ఠాగూర్?**

అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగంపై ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు మాణికం ఠాగూర్? ప్రశ్నించారు. రామమందిర విరాళాలకు సంబంధించి ఆర్థిక కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ఈ అంశంపై ప్రధాని మోదీ ఇంతవరకు ఎందుకు స్పందించలేదని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ ఆలయాలను ఉపయోగించి నిధులు సేకరిస్తున్నాయని విమర్శించారు.

**వీహెచ్‌పీది రాజకీయ ప్రేరేపిత లేఖ : ఆప్**


రామ మందిరంలో విరాళాల చోరీ గురించి ప్రతిపక్షాలు చేసే ఆరోపణలను కూడా పరిశీలించాలని విశ్వ హిందూ పరిషత్ అంతర్జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్ అయోధ్య పోలీసులకు లేఖ రాయడంపై ఆప్ స్పందించింది. ఈ లేఖను రాజకీయ ప్రేరేపితమైనదిగా అభివర్ణించింది. శ్రీరాముడికి సంబంధించిన విషయాల్లో కూడా వివక్ష ఎందుకు? అని ప్రశ్నించింది. ఈ మేరకు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ వ్యాఖ్యానించారు.

**బీజేపీపై ఉద్ధవ్ ఫైర్**

అయోధ్య రామ మందిరంలో విరాళాల దుర్వినియోగంపై శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే ఆదివారం 'రామ రక్ష' ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అధికార బీజేపీయే లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. దోపిడీకి పాల్పడే హిందువులే అధికారంలో ఉన్నారని కాషాయపార్టీని ఉద్దేశించి ఆరోపించారు. రామాలయ విరాళాల చోరీపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. హిందుత్వను దుర్వినియోగం చేసి ఎవరైనా ఆలయాన్ని దోచుకుంటే, హిందువులు వారిని వదిలిపెట్టరని హెచ్చరించారు. "దోపిడీకి పాల్పడే హిందువులు దేశంలో అధికారంలో ఉండటం దురదృష్టకరం. ఒక దొంగను తన దోపిడీ గురించి విచారణ జరపమని అడగలేం. అయోధ్యలో విరాళాల చోరీ ట్రైలర్ మాత్రమే. కాశీ, మథుర ఇంకా చాలా మిగిలే ఉన్నాయి. కాశీ, మథురలో ఏం జరుగుతుందోనని నేను ఆందోళన చెందుతున్నాను. మేము ధైర్యవంతులం. దేశాన్ని ప్రేమించే హిందువులం, కానీ మూర్ఖులం కాదు" అని ఉద్ధవ్ పేర్కొన్నారు.

# అయోధ్య రామమందిర విరాళాల కేసులో దోషులకు కఠిన శిక్ష పడాలి

అయోధ్య రామ మందిర విరాశాల అవకతవకలపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్? (ఆర్ఎస్ఎస్) అధినేత ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన తీవ్రంగా ఖండించదగినదని, దోషులను కఠినంగా శిక్షించాలని ఈ సంస్థ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే చేసిన ప్రకటననే ఆయన బలపరిచారు. ఇంతకు మించి అదనపు వ్యాఖ్యలు చేయడానికి ఆయన నిరాకరించారు. 'సన్మార్గ్? మైండ్ వెల్నెస్?' ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా విలేకరులతో మాట్లాడిన ఆయన, ఒక రోజు క్రితం ఆర్ఎస్ఎస్ విడుదల చేసిన అధికారిక ప్రకటనను చూడాలని కోరారు.



శుక్రవారం హోసబలే మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "తరాల పోరాటాలు, కోట్ల మంది రామభక్తుల అంకిత భావం, త్యాగం, బలిదానాల వల్ల శ్రీరామ జన్మభూమిపై నిర్మించిన ఈ అద్భుత ఆలయం యావత్ హిందూ సమాజానికి భక్తి, శ్రద్ధ, విశ్వాసాలకు కేంద్రంగా మారింది. అయితే ఈ ఆయోధ్య రామమందిరంలో ఉంచిన విరాళాల దొంగతనం ఒక దురదృష్టకర ఘటన. ఇది మొత్తం సమాజం, రామభక్తుల మనోభావాలను, భక్తిని గాయపరిచింది. మనందరినీ ఎంతగానో గాయపరిచింది. ఇది తీవ్రంగా ఖండించదగినది. కనుక దర్యాప్తులో దోషులుగా తేలిన ఎవరికైనా కఠినమైన శిక్ష పడేలా చూడడం అత్యవసరం" అని అన్నారు. మరోవైపు అయోధ్య రామ మందిరం విరాళాల దుర్వినియోగం ఆరోపణల కేసు రాజకీయంగా మరింత వేడెక్కుతోంది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ తాజాగా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. మరోవైపు విశ్వ హిందూ పరిషత్ (ఎవూ) ప్రతిపక్ష నేతలు చేసిన ఆరోపణలపైనా దర్యాప్తు జరపాలని డిమాండ్ చేసింది. దీంతో ఈ కేసు రాజకీయంగా కొత్త మలుపు తిరిగింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆదివారం రోజు మీడియాతో మాట్లాడుతూ బీజేపీపై విరుచుకుపడ్డారు. బీజేపీ రాజకీయ వ్యూహం ఇప్పుడు 'ఓటు చోరీ, సీటు చోరీ, చందా చోరీ' గా మారిందని విమర్శించారు. అయోధ్య రామ మందిరం కోసం భక్తులు సమర్పించిన వేల కోట్ల రూపాయల విరాళాల్లో భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటివరకు స్పందించకపోవడం ఆశ్చర్యకరమని అన్నారు.

రామ మందిరం నిర్మాణానికి రాజకీయంగా క్రెడిట్ తీసుకున్న నాయకులు ఇప్పుడు ఈ ఆరోపణలపై ఎందుకు మౌనం వహిస్తున్నారని జైరాం రమేశ్ ప్రశ్నించారు. ' రామ మందిరం నిర్మాణం, అలాగే 2024 జనవరి 22న రామ మందిరం ప్రారంభోత్సవ ఘనతను తమ ఖాతాలో వేసుకున్న ప్రధాన మంత్రి- ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అయోధ్యను కోల్పోయినప్పటికీ- దీనిపై ఏదైనా ప్రకటన చేస్తారని మేం ఆశిస్తున్నాం. కానీ వారు పూర్తిగా మౌనంగానే ఉన్నారు.' అని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. ఈ కేసును సిట్టింగ్ సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని, నిందితులపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ 'చందా దో.. ధందా లో' అనే విధానమే బీజేపీ రాజకీయ సంస్కృతిలో భాగమని ఆరోపించారు. ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని సుప్రీం కోర్టు రద్దు చేసిందని, విరాళాల రాజకీయాలు బీజేపీ డీఎన్ఏలో భాగమని ఆయన ఆరోపించారు.

**'ప్రతిపక్ష నేతల్నీ విచారించాలి- ఆధారాలు లేకుంటే'**

ఇక ఇదే సమయంలో విశ్వ హిందూ పరిషత్ అంతర్జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్ మరో కీలక డిమాండ్ చేశారు. రామ మందిరం విరాళాల దుర్వినియోగం కేసుపై బహిరంగంగా ఆరోపణలు చేసిన ప్రతిపక్ష నేతల్ని కూడా దర్యాప్తు అధికారులు విచారించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, సమాజ్ వాదీ పార్టీ నేత రామ్ గోపాల్ యాదవ్ చేసిన వ్యాఖ్యల నిజానిజాల్ని పరిశీలించాలని సూచించారు. ఈ నేతలు తమ ఆరోపణలకు తగిన ఆధారాలు సమర్పిస్తే వాటిని దర్యాప్తులో భాగంగా పరిగణించాలని, ఆధారాలు లేకుండా ప్రజల్ని తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేసి ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని అలోక్ కుమార్ తన లేఖలో పేర్కొన్నారు.

**అన్ని కోణాల్లో సిట్ విచారణ**

ఈ కేసులో యూపీ సర్కార్ ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (రా×ు) విచారణను కొనసాగిస్తోంది. సిట్ ప్రాథమిక నివేదిక ఆధారంగా జూన్ 25న ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, ఇప్పటివరకు 8 మందిని అరెస్ట్ చేశారు. నిందితుల్లో ఆరుగురి వద్ద నుంచి సుమారు రూ. 80 లక్షల వరకు నగదు, కొంత విదేశీ కరెన్సీ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. మరోవైపు తీర్థ క్షేత్ర ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్, మాజీ ట్రస్టీ అనిల్ మిశ్రా ఇప్పటికే తమ పదవులకు రాజీనామాలు చేశారు. కేసుపై అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యుడు మహంత్ దినేంద్ర దాస్ మహారాజ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి దోషులెవరైనా కఠినంగా శిక్షించాలని అన్నారు. రామ మందిరం విరాళాల దుర్వినియోగం అత్యంత తీవ్రమైన నేరమని పేర్కొన్న ఆయన, ఆలయంలో పూజా కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతున్నాయన్నారు. విరాళాల నిర్వహణలో పారదర్శకతను మరింత బలోపేతం చేశామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుండగా, రాజకీయ ఆరోపణలు- ప్రత్యారోపణలు మరింత వేడెక్కుతున్నాయి.

# భారీ వర్షాలతో ముంబయి అతలాకుతలం

ముంబయిని భారీ వర్షాలు, ఈదురుగాలులు అతలాకుతలం చేస్తున్నాయి. దీనితో ఆదివారం ఇండిగోకు చెందిన నాలుగు విమానాలు రద్దు కాగా, వివిధ సంస్థలకు చెందిన 13 ల్యాండింగ్ విమానాలను సమీపంలోని విమానాశ్రయాలకు దారి మళ్లించామని, అవి సురక్షితంగా ముంబయిలోనే ల్యాండ్? అయ్యాయని అధికారిక వర్గాలు తెలిపాయి. భారీ వర్షాలు, ఈదురు గాలుల వల్ల ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరాల్సిన 90 శాతం విమానాలు గంటకు పైగా ఆలస్యంగా నడుస్తున్నాయి. రావాల్సిన విమానాల్లో 45 శాతం ఆలస్యంగా నడుస్తున్నాయి. దీనితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదానీ గ్రూప్?, ఎయిర్?పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) సంయుక్తంగా ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సదరు ఎయిర్‌పోర్టు అధికారులు ఇవాళ ఒక ప్రకటన విడుదల చేశారు. "ఉదయం సుమారు 10.17 గంటల సమయంలో గంటకు 42 నాట్స్ వేగంతో వీచిన బలమైన గాలులు, భారీ వర్షం కారణంగా విజిబిలిటీ తగ్గింది. ఈ ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల రన్?వే కార్యకలాపాలు ప్రభావం చూపాయి. నియమ, నిబంధనల ప్రకారం, ప్రయాణికులు, విమానాలు, గ్రౌండ్ సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకొని రన్?వే కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశాం" అని తెలిపింది. వాతావరణ పరిస్థితులు మెరుగుపడిన తర్వాత, ఒక గంట వ్యవధిలోనే రన్?వేపై సాధారణ కార్యకలాపాలు మళ్లీ ప్రారంభమైనట్లు వారు తెలిపారు. రద్దు అయిన నాలుగు ఇండిగో విమానాల్లో 6ఈ 395 (ఢిల్లీ-ముంబయి), 6ఈ 5273 (ముంబయి-ఇండోర్), 6ఈ 552 (ఇండోర్-ముంబయి), 6ఈ 6613 (ముంబయి-ఢిల్లీ) ఉన్నట్లు సమాచారం. ఎయిర్? ట్రాఫిక్ కంట్రోల్? (ఏటీసీ) వర్గాల సమాచారం ప్రకారం, ఈ విమానాశ్రయం రోజుకు 980 నుంచి 1000 విమానాల రాకపోకలను నిర్వహిస్తుంది. ఇక్కడ గంటకు సగటున 48 విమానాల రాకపోకలు జరుగుతుంటాయి.

**అంబానీ కాన్వాయ్‌కు తప్పిన ప్రమాదం**

ప్రముఖ వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ కాన్వాయ్?కు ఆదివారం పెను ప్రమాదం తప్పింది. పశ్చిమ శివారులోని బంద్రా ప్రాంతంలో ఒక భారీ చెట్టు అంబానీ కాన్వాయ్ ముందే కూలిపోయింది. దీనితో అందులోని వారికి పెను ప్రమాదం తప్పింది. చెట్టు కూలడంతో కాసేపు ట్రాఫిక్? జామ్ ఏర్పడింది. అయితే అధికారులు సదరు చెట్టును తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేసింది. కుర్లాలోని కమాని ప్రాంతంలోని నవపాడలో ఒక చెట్టు కూలడంతో 63 ఏళ్ల యూనస్ కుందవాలా మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నవపాడలోని బీఎంసీ పాఠశాల సమీపంలోని గోమ్స్ గౌన్ బిల్డింగ్ ఏరియాలో ఈ ప్రమాదం జరిగింది.

## హర్మూజ్‌లో ప్రయాణించే నౌకలకు రుసుం.. మిత్రదేశాలకు ఇరాన్ రాయితీ!



ప్రపంచ ఇంధన వాణిజ్యంలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే వాణిజ్య నౌకలపై సేవా రుసుములు వసూలు చేయనున్నట్లు ఇరాన్ ప్రకటించింది. అమెరికాతో కుదుర్చుకున్న 60 రోజుల ఉచిత ప్రయాణ ఒప్పందం ముగిసిన తర్వాత ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. అయితే, కష్టకాలంలో తమకు మద్దతుగా నిలిచిన స్నేహపూర్వక దేశాలకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తామని తెలిపింది. చైనాలోని ఇరాన్ రాయబారి అబ్దొల్‌రెజా రహ్మనీ ఫజ్లీ శనివారం బీజింగ్‌లో జరిగిన వరల్డ్ పీస్ ఫోరంలో ఈ వివరాలు వెల్లడించారు. ఈ రుసుములను టోల్ ఫీజుగా పరిగణించరాదని, నౌకల భద్రత, ట్రాఫిక్ పర్యవేక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి సేవలు అందించినందుకు మాత్రమే వసూలు చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ కొత్త ఏర్పాట్ల కోసం ఒమన్‌తో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. "హర్మూజ్ మా ప్రాదేశిక జలాల్లో భాగం కాబట్టి, మేము కచ్చితంగా సేవా రుసుములను వసూలు చేస్తాం" అని ఆయన అన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో అమెరికా-ఇరాన్ మధ్య జరిగిన యుద్ధం తర్వాత ఇరు దేశాల మధ్య సయోధ్య కుదిరింది. ఇందులో భాగంగా 60 రోజుల పాటు హర్మూజ్ జలసంధిలో నౌకల ఉచిత ప్రయాణానికి జూన్ మధ్యలో ఒప్పందం కుదిరింది. అయితే, ఈ జలసంధిలో ఎలాంటి రుసుములను అంగీకరించబోమని, అంతర్జాతీయ నౌకాయానానికి స్వేచ్ఛగా అందుబాటులో ఉండాలని అమెరికా వాదిస్తోంది. యుద్ధ సమయంలో ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడి ధరలు పెరిగాయి. కాల్పుల విరమణ తర్వాత రాకపోకలు పునఃప్రారంభమయ్యాయి. ఇరాన్ తాజా నిర్ణయం ప్రపంచ షిప్పింగ్ ఖర్చులు, చమురు ధరలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని అంతర్జాతీయ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.



## ఎన్నికల బరిలోకి ప్రశాంత్ కిశోర్

ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నారు. బీహార్‌లోని బంకిపుర్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉపఎన్నికలో ఆయన పోటీ చేయనున్నట్టు జన్ సురాజ్ పార్టీ (జేఎస్ పీ) చీఫ్ మనోజ్ భారతి ఆదివారం ప్రకటించారు. దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న ఈ స్థానం నుంచి కిశోర్ బరిలో దిగుతుండటంతో ఆయన రాజకీయ అరంగేట్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతంలో ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లడంతో ఈ ఉపఎన్నిక అనివార్యమైంది. బంకిపుర్ స్థానంలో బీజేపీ దశాబ్దాలుగా వరుస విజయాలు సాధిస్తోంది. ఈ సందర్భంగా ప్రశాంత్ కిశోర్ మాట్లాడుతూ, పార్టీ పూర్తి విశ్వాసంతో, శక్తియుక్తులతో ఈ ఉపఎన్నికలో పోరాడుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాలకు ఈ విజయమే పునాది వేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "గత నాలుగేళ్లుగా జన్ సురాజ్ నా జీవితంగా మారింది. బీహార్‌లో మార్పు లక్ష్యం నెరవేరే వరకు ఇదే నా ధ్యేయం. బంకిపుర్ ఉపఎన్నికలో పోటీ చేసే బాధ్యతను ఆ లక్ష్యం దిశగా ఒక అడుగుగా భావిస్తున్నాను" అని కిశోర్ తెలిపారు. తనపై నమ్మకముంచిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బంకిపుర్ ఉపఎన్నికకు జులై 30న పోలింగ్ జరగనుండగా, ఆగస్టు 3న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో కిశోర్‌కు మద్దతిస్తామని కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. అయితే, బీజేపీ కంచుకోటను బద్దలుకొట్టే ప్రయత్నంలో రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) కూడా పీకేకు మద్దతు ఇస్తుందా లేదా అన్న దానిపై ఉత్కంఠ




నెలకొంది.

## గ్యాస్ సరఫరాపై అత్యవసర ఆంక్షలు ఎత్తివేత

సహజవాయువు సరఫరాపై విధించిన అత్యవసర ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. పశ్చిమాసియా నుంచి హర్మూజ్ జలసంధి ద్వారా ద్రవీకృత సహజవాయువు (ఎల్ఎన్‌జీ) రవాణా తిరిగి సాధారణ స్థితికి చేరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ శనివారం ప్రకటించింది. ఈ మేరకు 'నేచురల్ గ్యాస్ (సరఫరా నియంత్రణ) ఆర్డర్, 2026'ను సవరించినట్లు తెలిపింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా హర్మూజ్ జలసంధి మార్గంలో ఎల్ఎన్‌జీ నౌకల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో సరఫరా సంస్థలు 'ఫోర్స్ మేజర్' ప్రకటించాయి. ఈ నేపథ్యంలో, ఈ ఏడాది మార్చి 9న కేంద్రం అత్యవసర నిబంధనలను అమల్లోకి తెచ్చింది. దేశీయ గ్యాస్, దిగుమతి చేసుకున్న ఎల్ఎన్‌జీని గృహ అవసరాల (పీఎన్‌జీ), రవాణా రంగం (సీఎన్‌జీ), ఎల్పీజీ ఉత్పత్తి, ఎరువుల కర్మాగారాల వంటి కీలక రంగాలకు మాత్రమే కేటాయించింది. పెట్రోకెమికల్స్, విద్యుత్ ప్లాంట్ల వంటి ప్రాధాన్యత లేని రంగాలకు సరఫరాలో కోతలు విధించింది. ప్రస్తుతం పశ్చిమాసియాలో కాల్పుల విరమణ అమలు, శాంతి చర్చలు జరుగుతుండటంతో పరిస్థితులు చక్కబడ్డాయని, సముద్ర మార్గంలో రవాణా సాధారణ స్థితికి చేరుకుందని మంత్రిత్వ శాఖ వివరించింది. అందుకే, అత్యవసర చర్యలు ఇక అవసరం లేదని పేర్కొంది. సంక్షోభ సమయంలో విధించిన మూడు అత్యవసర నిబంధనల్లో ఇది చివరిది. ఇప్పటికే రిఫైనరీలు ఎల్పీజీ ఉత్పత్తిని పెంచాలన్న ఆదేశాలను, బల్క్ డీజిల్ అమ్మకాలపై ఆంక్షలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. తాజా నిర్ణయంతో

## సంపాదకీయం

# ఫిరాయింపులు కొత్త బెంగాలీ కథ!


రాజకీయాలలో ఎంత దిగువకు దిగజారితే అథఃపాతాళానికి చేరుకున్నట్టు? ఇది రాజకీయ ప్రశ్న కాదు, సామాజికమే. రాజకీయ నాయకులు అవకాశవాదంతో పార్టీలు ఫిరాయించడానికి ఎప్పటికప్పుడు కొత్త దారులు కనిపెడుతున్నారు... యథేచ్ఛగా ఆ దారిన పరుగులు తీస్తున్నారు. ఈమధ్యే చోటుచేసుకున్న పశ్చిమ బెంగాల్ పరిణామాలు చూస్తే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. దశాబ్దంన్నర పాటు ఏకచ్ఛత్రాధిపత్యం సాగించిన మమతా బెనర్జీని ప్రజలు ఇంటికి సాగనంపారు. ఇది ప్రజాస్వామ్యంలో సహజ పరిణామం. ఏదో ఒక్క రాజకీయ పక్షాన్నో, ఒకే ఒక్క రాజకీయ నేతనో ప్రజలు శాశ్వతంగా అధికారంలో ఉండనివ్వకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తి. కానీ ఒక పార్టీ అండతో గెలిచినవారు, ఒక్క ఉదుటున గీత దాటిపోతే... మరి వారి రాజకీయ విధేయత సంగతి ఏమిటి? రాజకీయ అధికారం, సామాజిక హోదా కల్పించిన మాతృసంస్థతో కలిసి నడవాలా, అక్కరలేదా? రాజకీయ నడతలో నైతికతకు స్థానం ఉండనక్కరలేదా? ఎన్నికలలో ప్రజలు ఒక పార్టీని ఇంటికి పంపగానే అప్పటివరకూ ఆ పార్టీలో ఉండి రాజకీయాలను నడిపించిన వ్యక్తులు ఒక్కసారిగా, మూకుమ్మడిగా కొత్త దారులు అన్వేషించడాన్ని సామాజిక పరిశోధకులు ఎలా నిర్వచిస్తారు? దీనిని అధినాగరిక లక్షణంగా పునర్నిర్వచించడానికి కొలమానం ఏమైనా ఉన్నదా? ఈ దేశంలో పార్టీ ఫిరాయింపు రాజకీయాలు కొత్తేమీ కాదు, కానీ అందుకు కూడా కొన్ని పద్ధతులను పాటించడం గతంలో చూశాం. ఇప్పుడు మార్గం మారింది.

పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ నాయకత్వంలో అప్రతిహతంగా ఏలుబడి సాగించిన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ.. అసెంబ్లీ ఎన్నికలలో ప్రజాగ్రహాన్ని చవిచూసింది. గతంలో ఆ పార్టీ టిక్కెట్టుపై గెలిచి సగర్వంగా పార్లమెంటు మెట్లు ఎక్కిన 20 మంది సభ్యులు రాత్రికి రాత్రి ఎన్సీపీఐ (నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా) అనే పార్టీలోకి వెళ్లిపోయారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది అసెంబ్లీ ఎన్నికలలో కదా..., కానీ ఇప్పుడు పార్టీ మారిన వారు అసెంబ్లీ సభ్యులు కారు, వారు పార్లమెంటు సభ్యులు. తృణమూల్ నాయకత్వంపై అసంతృప్తి ఉంటే, నాయకత్వంపై తిరుగుబాటు అవసరం అనుకుంటే గతంలో ఎప్పుడో ఈ పని చేసి ఉండవచ్చు. కానీ అలా చేయలేదు. సరే, పశ్చిమ బెంగాల్లో చక్రం తిప్పిన తృణమూల్ కాంగ్రెస్ నుంచి ఎన్సీపీఐలోకి వెళ్లిన వారికి, పాత పార్టీలో కనిపించని ఉత్తేజపూరితమైన సైద్ధాంతిక బలం ఏమైనా కొత్త పార్టీలో కనిపించిందా అంటే అటువంటిదేమీ ఉన్నట్టు లేదు. అసలు ఒకప్పుడు పశ్చిమ బెంగాల్ అంతటి రాష్ట్రాన్ని నడిపించినంతటి పెద్ద పార్టీ నుంచి మరో పార్టీలోకి వీరు వెళ్లారంటే అదింకా ఎంత పెద్ద పార్టీయో కదా అని అనిపిస్తుంది. కానీ ఆరా తీస్తే చాలా ఆశ్చర్యకరమైన సంగతులు తెలుస్తాయి. నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా అనే పార్టీకి పశ్చిమ బెంగాల్‌లో అసలు మూలాలే లేవు. ఆ పార్టీ వెనుక ప్రజలు లేరు, ఆ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి కార్యకర్తలు లేరు. కలకత్తాలో ఒక చిన్న ఆఫీసు మాత్రమే ఉందట. పోనీ గతంలో ఏమైనా పెద్ద రాజకీయ చరిత్ర ఉందా అంటే అదీ లేదు. ఇప్పుడు 20 మంది పార్లమెంటు సభ్యులను తనలోకి ఇముడ్చుకున్న ఆ బుజ్జి రాజకీయ పక్షానికి పశ్చిమ బెంగాల్ ఎన్నికలలో సైతం ఎన్నడూ పోటీ చేసిన చరిత్ర లేదు. అప్పనంగా 20 మంది ఎంపీల రాక ఓ హఠాత్ పరిణామం. దాంతో అసలు ఎక్కడా ఏ రూపంలోనూ ప్రాతినిధ్యమే లేని ఓ చిన్న రాజకీయ పక్షం ఉన్నట్టుండి ఒక్కసారిగా పార్లమెంటులో ఒక పెద్ద పార్టీగా రాత్రికి రాత్రి అవతరించేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ మిత్రపక్షాలలో ఇప్పుడు అగ్రతాంబూలం ఈ బుజ్జి పార్టీదే. ఇంతా చేస్తే దీని వయస్సు ముచ్చటగా మూడేళ్లే. గతంలో ఈ పార్టీ తరఫున నలుగురు త్రిపుర అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తే.. ఒక్కొక్కరికి వచ్చిన ఓట్లు నాలుగైదు వందలకు మించలేదు. అప్పట్లో ఆ పార్టీ నినాదం మాత్రం చాలా ఆకర్షణీయంగా ఉంది. 'మీ ఓట్లను కాపాడుకోవడానికి పార్టీ ఫిరాయింపుదారులను తిప్పికొట్టండి' అని ప్రజలకు సందేశం ఇచ్చిన నినాదం అది. ఎంత బాగుందీ నినాదం! ఆదర్శప్రాయమైన ఒక నినాదాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి ఆ పార్టీ నేతలు చేసిన కృషిని ఆ పార్టీకి వచ్చిన ఓట్ల సంఖ్యతో బేరీజు వేయనక్కరలేదు గానీ, జరిగిన పరిణామాలను బట్టి చూస్తే మాత్రం ఆ నినాదానికీ, తదుపరి పరిణామాలకూ ఎక్కడా పొంతన కుదరడం లేదు. ఏడు కిరణాల మధ్య జిగేల్‌మని మెరుస్తున్న పాళీని ఎన్నికల గుర్తుగా ఎంచుకున్న ఈ పార్టీకి విరాళాలు కూడా వచ్చాయి. వచ్చిన లక్షా పదివేల డెబ్భై అయిదు రూపాయలలో ఖర్చులు పోగా, ఇంకా డెబ్భై అయిదు రూపాయలు బ్యాంకు ఖాతాలో నికరంగా మిగిలే ఉన్నాయి. బాగుంది. విరాళాల దుర్వినియోగం జరగనే లేదు. ఈ విశేషాలను బట్టి చూస్తే.. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్సీపీఐలోకి వచ్చిన వారు ఆ పార్టీ నినాదం చూసి ఆకర్షితులై ఇందులోకి వచ్చారనుకోవడానికి ఇసుమంత ఆధారం కూడా కనిపించడం లేదు. మరి ఎందుకు మారినట్టు? పార్టీ ఫిరాయింపుదార్లుగా ముద్ర పడకూడదనే ఉద్దేశంతోనే, వారు మూకుమ్మడిగా పార్టీ మారారన్నది చెప్పకనే చెబుతున్నది. అంత అవసరం ఏమొచ్చిందీ అంటే... అసలు సిసలు తృణమూల్ కాంగ్రెస్ తమదేనని, కాబట్టి తమనే అసలైన తృణమూల్‌గా గుర్తించాలని ఈ 20 మందీ వెళ్లి ఎన్నికల కమిషన్‌ను అభ్యర్థించాలి. ఎన్నికల కమిషన్ అవునని అంగీకరించడానికి చాలా కసరత్తు చేయవలసి ఉంటుంది. ముఖ్యంగా సమయం.

ఈ డిజిటల్ యుగంలో దీర్ఘకాలం ఎదురుచూసే సహనశీలురు అరుదు. అందుకే ఒక్క దెబ్బతో-- ఒక కొత్త వ్యూహంతో-- పాత మిత్రులతో కలిసి కాక, పార్లమెంటులో విడిగా ప్రత్యేకంగా కూర్చునే వీలును సాధించుకున్నారు. బాగు బాగు... మామూలుగా అయితే ఒక రాజకీయపక్షం మాత్రమే మరో పార్టీలో విలీనం కావచ్చు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఆ కొత్త పార్టీలో తమ పాత పార్టీ విలీనం అయ్యింది కనుక తామూ అందుకు అంగీకరిస్తున్నట్టు చెప్పుకోవచ్చు. అప్పుడు ఫిరాయింపుల నిరోధక చట్టం వర్తించదు. కానీ ఇప్పుడు మూడింట రెండు వంతుల మంది మేము ఫలానా పార్టీలో చేరిపోయామని ప్రకటించుకోవడం వల్ల అనేక విధాలుగా అందరికీ శిరోభారం తగ్గినట్టే. మమతా బెనర్జీ ఆశ్రిత పక్షపాతానికి బందీ అయ్యుండవచ్చు, పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని ఖాతరు చేయకపోయి ఉండవచ్చు, అవినీతిని అరికట్టలేకపోయి ఉండవచ్చు, ఆమె నాయకత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోవడానికి మరెన్నయినా కారణాలు ఉండవచ్చు. కానీ వాటిని వ్యతిరేకించేవారు ప్రాథమిక ప్రజాస్వామిక సూత్రాలనే ఆచరణలోకి తెచ్చి ఉండవచ్చు. కానీ అలా జరగకపోవడాన్ని సమాజం కూడా ఆక్షేపిస్తున్నట్టు లేదు. నాయకులలోని అప్రజాస్వామిక వర్తన చూస్తే సమాజానికి చీమ కుట్టినట్టయినా అనిపించడం లేదు. ఒకప్పుడు ఇటువంటి పరిణామాలు సంభవించినప్పుడు ప్రజలు ఈసడించుకునేవారు. చెట్టు కిందో, గట్టు మీదో కూర్చుని వార్తా పత్రికలు పట్టుకుని మరీ ఇందులోని మంచి-- చెడు గురించి చర్చోపచర్చలు చేసేవారు. ఎవరికి తోచిన పద్ధతిలో వారు ఇటువంటి పరిణామాల పట్ల ఏదో ఒక స్థాయిలో నిరసన ధ్వని వినిపించేవారు. ఇప్పుడు ఆ సంస్కృతి మాయమైపోయింది. ఇది కూడా ఆకస్మికంగా జరిగింది కాదు. ఇది మనకు మామూలే. ఆ రోజుల్లో చీటికీ మాటికీ పార్టీలు మారే వారిని ఉద్దేశించి ఆయారాం, గయారాం అనేవారు. హర్యానా శాసనసభ్యుడు గయా లాల్ కేవలం పదిహేను రోజులలో ముచ్చటగా మూడు పార్టీలు ఫిరాయించడంతో ఈ శకం ప్రారంభమైంది. అది ఒక రకమైన తిట్టు. అయితే దేశ రాజకీయాలలో శ్రీరామునికి ఉచితాసనం ఇవ్వడం మొదలయ్యాక ఆయారాం, గయారాం అనడానికి ఎవరైనా సంశయించవలసివస్తోంది. అంత తేలికగా నోరు పెగలడం లేదు. అలనాటి ఫిరాయింపు క్రీడలో భజన్‌లాల్ ఉదంతం మరీ విచిత్రం. హర్యానా మంత్రిమండలి మొత్తం ఏకబిగిన జనతా పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి దూకడం పెద్ద సంచలనం సృష్టించింది, పెనుదుమారం మిగిల్చింది. ఫిరాయింపు ప్రహసనం పుణ్యమా అని దేశంలో ఉన్నట్టుండి కుప్పకూలిన రాష్ట్ర ప్రభుత్వాల సంఖ్య 45 వరకూ ఉంటుందని విశ్లేషకులు తేల్చారు. భారత రాజకీయాలలో ఒకప్పుడు హెచ్.ఎన్ బహుగుణ అనే నాయకుడు ఉండేవారు. దేశం మొత్తం మీద ఎక్కువ సార్లు పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన రాజకీయ నాయకుడు ఎవరు అంటే.. మొట్టమొదట ఈ బహుగుణ పేరే వినవచ్చేది.

# వాట్సాప్ జానపదం

'తోడేలు వచ్చింది' అని అరిచిన కుర్రాడి కథ మనకు తెలుసు. ఆ అబద్ధం మొదటిసారి ఊరిని నవ్వించింది. రెండోసారి ఊరికి అలవాటు అయ్యింది. మూడోసారి నిజంగానే తోడేలు వచ్చినప్పుడు ఊరు నిద్రపోయింది. గొర్రెలు పోయాయి. కుర్రాడి మాటకు శాశ్వతంగా విలువ పోయింది. అది జానపదం మనకు నేర్పిన మొదటి పాఠం. అబద్ధానికి కాళ్లు ఉండవు. ఉన్నా ఎక్కువ దూరం నడవవు. కానీ, ఈరోజు ఆ కుర్రాడు మనలోని ప్రతిఒక్కరి జేబులో ఉన్నాడు. ప్రతి గ్రూపులో ఉన్నాడు. ప్రతి ఫార్వర్డ్‌లో ఉన్నాడు. వాట్సాప్ ఇప్పుడు కొత్త జానపద వేదిక అయింది. కానీ ఇక్కడున్నది అమ్మమ్మ చెప్పిన కమ్మని కథ కాదు. ఇది భయం కథ, ద్వేషం కథ, అనుమానం కథ. చదివిన వెంటనే గుండె కొట్టుకునేలా చేసి చివర్లో 'పదిమందికి పంపు' అని ఆజ్ఞాపించే బెదిరింపు కథ. ఇది జానపదం కాదు, అబద్ధాల జానపదం.



మనం సులభాన్ని ఎంచుకున్నాం. ఫలితంగా మన మెదడు అనే కండరం క్షీణించి పోతోంది. ఏది పడితే అది నమ్మే బలహీనమైన మనస్తత్వంగా కుంగిపోతోంది. అబద్ధాలతో భయపడేవాడు ప్రశ్నించడు. ప్రశ్నించనివాడు బానిస అవుతాడు. ఒకప్పటి జానపదం 'భయపడకు... చివరికి మంచే గెలుస్తుంది' అని ధైర్యం చెప్పేది. ఈ కొత్త జానపదం 'భయపడు... నువ్వు ఒంటరివి' అని విషం ఎక్కిస్తోంది. దీంతోపాటు డిజిటల్ ప్రపంచంలో గుర్తింపు కోసం ఆరాటపడే మానసిక పేదల బెడద ఒకటి. నిజజీవితంలో కనీసం మాట విననివాడు గ్రూపులో అడ్మిన్ కావాలని చూస్తున్నాడు. 'నేను అందరికంటే ముందు పంపాను' అనే చిన్న కామెంట్ కోసం ఆత్మను తాకట్టు పెడుతున్నాడు. ఇక్కడ సత్యం కంటే స్పందన (రియాక్షన్) ముఖ్యం అయింది. ఒక అబద్ధం పదివేల లైక్స్ తెస్తే ఒక నిజం పది లైక్స్‌కు కూడా నోచుకోవడం లేదు. మనం సంఖ్యలకు అలవాటు పడ్డాం. ఆత్మగౌరవాన్ని సోషల్ మీడియా మెట్రిక్స్‌కు అమ్మేశాం.

'అబద్ధాలకోరుకు శిక్ష ఏమిటంటే అతను నిజం చెప్పినా ఎవరూ నమ్మరు' అని ఆఫ్రికా సామెత. ఒకసారి నమ్మకం పోతే మళ్లీ తిరిగిరాదు. అదే పడాల్సిన శిక్ష. కానీ శిక్ష అక్కడితో ఆగడం లేదు. ఈ అబద్ధాల జానపదంలో నిత్యమునకలు వేసేవాడి మానసిక ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటోంది. మొదట అనుమానం... తర్వాత కోపం... ఆ తర్వాత వాస్తవానికి క్రమంగా దూరమవుతాడు. ఆపై డాక్టర్ చెప్పినా, సైన్ ?స నిరూపించినా 'వాట్సాప్‌లో వేరేగా ఉంది' అని వాదించే మొండితనం హెచ్చురిల్లుతుంది. రాత్రులు నిద్ర పట్టదు, ఎందుకంటే మెదడు ఎప్పుడూ అలర్ట్ మోడ్‌లోనే ఉంటుంది. ఆఖరిగా నైతికత మొద్దుబారుతుంది. 'అందరూ పంపుతున్నారు కదా' అనే సమాధానం లోపలి గిల్ట్‌ను చంపేస్తుంది. ఒకప్పటి జానపదం మనల్ని కలిపింది. ఒకే వెన్నెల్లో రాజు కొడుకు, రైతు కొడుకు కూర్చుని ఒకే కథ విన్నారు. ఒకే పాటకు కన్నీరు పెట్టుకున్నారు. అది సమానత్వ వేదిక. కానీ ఈ అబద్ధాల జానపదం మనల్ని చీలుస్తోంది. ఒకే ఇంట్లో తండ్రి ఒక గ్రూపు, కొడుకు ఒక గ్రూపుగా విడిపోతున్నారు. ఇద్దరూ వేర్వేరు అబద్ధాలు నమ్మి పరస్పరం శత్రువులు అవుతున్నారు. ఇంతకంటే పెద్ద మానసిక, సామాజిక పతనం ఇంకేముంటుంది? దీనికి పరిష్కారం వాట్సాప్‌ను పూర్తిగా చెరిపేయడం కాదు. మన వేలుకు మెదడును అతికించడం. ఒక మెసేజ్ ఫార్వర్డ్ చేయడానికి ముందు మనల్ని మనం ప్రశ్నించుకోవడం. భయం పుట్టించే ప్రచారాలను అక్కడికక్కడే బ్లాక్ చేయడం. లోకంలోని మంచిని స్వయంగా జానపదం చేయడం. మనిషి ఉన్నంత కాలం కథ ఉంటుంది. కథ ఉన్నంత కాలం మనిషి బతుకుతాడు. రాయి నుండి తాళపత్రానికి, తాళపత్రం నుండి పుస్తకానికి, పుస్తకం నుండి స్క్రీన్ కు వచ్చినట్లే... ఇప్పుడు ఆ కథను స్క్రీన్ నుండి మళ్లీ మనిషి గుండెల్లోకి తీసుకెళ్లాల్సిన సమయం వచ్చింది. మనమే కొత్త కథకులం కావాలి. మానవీయ జానపదం రాయాలి. గుర్తుంచుకోండి, మీరు ఫార్వర్డ్ చేస్తున్నది కేవలం ఒక సందేశం కాదు. అది ఒక తరం మనసు, ఒక జాతి భవిష్యత్తు! బటన్ మీ చేతిలోనే ఉంది. కొత్త కథను మీరే రాయాలి!

# 'పంచాయతీరాజ్' బలోపేతానికి సంస్కరణలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామస్థాయి పాలనను బలోపేతం చేయడానికి పలు సానుకూల చర్యలు చేపట్టడం అభినందనీయం. గ్రామసభలను చురుకుగా నిర్వహించడం, ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, 'పల్లె పండుగ' కార్యక్రమం ద్వారా గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం వంటి చర్యలు గ్రామీణాభివృద్ధికి కొత్త ఊపునిస్తున్నాయి. రహదారులు, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, కాలువలు, వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. అదేవిధంగా ఈ--పంచాయతీ వ్యవస్థ, డిజిటల్ డాష్‌బోర్డులు, ఆన్‌లైన్ మానిటరింగ్, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల డిజిటల్ నమోదు వంటి చర్యల ద్వారా పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతున్నాయి. ఉపాధి హామీ పథకాలతో సమన్వయం చేసి గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని వేగవంతం చేయడం కూడా ప్రశంసనీయమైన పరిణామం. అయితే, ఈ పురోగతితో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో కొన్ని సమస్యలు కొనసాగుతుండటం ఆందోళన కలిగించే అంశం. ప్రస్తుతం పంచాయతీరాజ్ విభాగం, గ్రామీణాభివృద్ధి విభాగాలు వేర్వేరుగా పనిచేయడం వల్ల సమన్వయ లోపం, పనుల పునరావృతం, నిర్ణయాలలో ఆలస్యం, అధికారులపై అదనపు భారం, ఉద్యోగుల సేవా సంబంధిత సమస్యలు తలెత్తుతున్నాయి. అందువల్ల ఈ రెండు విభాగాలను విలీనం చేసి 'కమిషనరేట్ ఆఫ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి'గా ఏర్పాటు చేయడం అవసరం. దీని ద్వారా పరిపాలనా సామర్థ్యం, ఆర్థిక నియంత్రణ, పర్యవేక్షణ, అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతాయి. శాఖలో స్థిరమైన కేడర్ వ్యవస్థ లేకపోవడం మరో ప్రధాన సమస్య. అనేక కీలక పోస్టులు డిప్యుటేషన్ లేదా తాత్కాలికంగా ఏర్పాటై నడుస్తున్నాయి. దీనివల్ల బాధ్యతాయుత పరిపాలనకు భంగం కలుగుతోంది. కాబట్టి డిప్యుటేషన్ విధానాన్ని పరిమితం చేసి, శాశ్వత కేడర్ పోస్టులను క్రమబద్ధమైన నియామకాల ద్వారా భర్తీ చేయాలి. 2003లో జగన్నాథం కేసులో వచ్చిన తీర్పు ఆధారంగా ప్రభుత్వం జారీ చేసిన మెమోను అమలు చేస్తూ సిక్స్ పాయింట్ ఫార్ములా, స్థానిక కేడర్, జోనల్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి. శాఖలో ఆర్థిక క్రమశిక్షణను బలోపేతం చేయడానికి ప్రత్యేక అంతర్గత ఆడిట్ విభాగం ఏర్పాటు చేయాలి. ట్రెజరీ, అకౌంట్స్ శాఖకు చెందిన అర్హులైన సిబ్బందిని వినియోగించి ఆడిట్ వ్యవస్థను పటిష్ఠం చేయాలి. అలాగే ఫైనాన్షియల్ కమిషనర్ పోస్టును సృష్టించి, సీనియర్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ స్థాయి అధికారిని నియమించాలి. దీని ద్వారా వేల కోట్ల రూపాయల ప్రజా నిధుల వినియోగంపై సమర్థవంతమైన పర్యవేక్షణ, బడ్జెట్ నియంత్రణ, ఆర్థిక పారదర్శకత సాధ్యమవుతుంది. ప్రాంతీయ స్థాయిలో సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం డిప్యూటీ కమిషనర్ హోదాలో జోనల్ అధికారుల పోస్టులను కూడా సృష్టించాలి. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ఎదుర్కొంటున్న పరిపాలన, ఆర్థిక, అధికార సంబంధిత వివాదాల పరిష్కారంలో ప్రస్తుతం సమర్థవంతమైన అప్పీల్ వ్యవస్థ లేకపోవడం గమనార్హం. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, ఇతర స్థానిక సంస్థలకు సంబంధించిన అనేక కేసులు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉండటం వల్ల న్యాయం ఆలస్యమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రత్యేక 'లోకల్ బాడీస్ ట్రైబ్యునల్' ఏర్పాటు చేయడం అవసరం. ఎన్నికైన ప్రజాప్రతినిధుల అనర్హతలు, తీర్మానాల రద్దు, ఆర్థిక అధికారాలకు సంబంధించిన వివాదాలు, పరిపాలనా నిర్ణయాలపై అప్పీలు, ఇతర స్థానిక సంస్థల సమస్యలను ఈ ట్రైబ్యునల్ నిర్దిష్ట కాలపరిమితిలో విచారించి పరిష్కరించగలదు. దీని ద్వారా సాధారణ న్యాయస్థానాలపై భారం తగ్గడమే కాకుండా స్థానిక ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుంది. గ్రామస్థాయి పరిపాలనలో సమన్వయం, బాధ్యతాయుత వ్యవస్థను నెలకొల్పేందుకు అన్ని గ్రామ సచివాలయాలను పంచాయతీరాజ్ శాఖ పరిధిలోకి తీసుకువచ్చి, వాటి పర్యవేక్షణ బాధ్యతలను డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారులకు అప్పగించాలి. దీని ద్వారా గ్రామస్థాయి సేవల అమలు, పర్యవేక్షణ, జవాబుదారీతనం మరింత మెరుగుపడతాయి. ప్రస్తుతం కమిషనర్, పంచాయతీరాజ్-- గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వేల కోట్ల రూపాయల ప్రజా నిధులు ఖర్చు చేస్తున్న నేపథ్యంలో పారదర్శకత, ఆర్థిక క్రమశిక్షణ, సమర్థవంతమైన పర్యవేక్షణ, బాధ్యతాయుత పరిపాలనను నిర్ధారించేందుకు పై సంస్కరణలను ప్రభుత్వం అమలు చేయాలి. ఇవి అమలులోకి వస్తే పంచాయతీరాజ్ వ్యవస్థ మరింత పటిష్ఠమై, గ్రామ స్వరాజ్య లక్ష్యాల సాధనకు బలమైన పునాది ఏర్పడటమే కాకుండా ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధికి నూతన దిశానిర్దేశం చేస్తుంది.


# ఎన్ని పుట్టినరోజులైనా విరసం ఇంతేనా?

విప్లవ రచయితల సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని జూలై 5న విరసం వాళ్ళు చాలా సంబరంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా 'భారతదేశంలో ఫాసిజం -- ప్రత్యేకతలు' అని ఒక కరపత్రం విడుదల చేసారు. 1500 పదాల ఈ కరపత్రంలో 'బ్రాహ్మణీయ' అనే పదం మూడుసార్లు మాత్రమే వచ్చింది. 'పెట్టుబడి', 'పెట్టుబడిదారీ', 'దళారీ', 'బూర్జువా', 'అర్ధ వలస' పదాలు మాత్రం ముప్ఫైసార్లు వచ్చాయి. భారతదేశంలో ఫాసిజం కేవలం 'బూర్జువా', 'అర్ధ వలస-- అర్ధ భూస్వామ్య' లతో మాత్రమే ముడిపడి ఉన్నదా? ఫాసిజం గురించి చెప్పమన్నా, కుల వ్యవస్థ గురించి చెప్పమన్నా, అదానీ, అంబానీ లాంటి సోఫిస్టికేటెడ్ కార్పొరేట్ దురాక్రమణ గురించి మాట్లాడమన్నా -- విరసం ధోరణి అటు తిరిగి ఇటు తిరిగి 'బూర్జువా', 'అర్ధ వలస అర్ధ భూస్వామ్యా'ల దగ్గరకే వచ్చి ఆగిపోతుంది. అసలు 'ఫాసిజం' అంటే ఏమిటి? క్లుప్తంగా చెప్పుకుంటే-- నిరంకుశ లేదా నియంతృత్వ పాలన. ఫాసిస్ట్ పాలనలో సామాన్యంగా కనపడే లక్షణాలు-- అతివాద జాతీయవాదం, రాజకీయ ప్రత్యర్థులను అణచివేయడం, పౌర హక్కులకూ స్వేచ్ఛలకూ పరిమితులు విధించడం, వ్యక్తులూ సంస్థలూ తమ స్వప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలకే లోబడాలని ప్రభుత్వం బలవంతపెట్టడం, అధికారాన్ని నిలబెట్టుకునేందుకు అబద్ధ ప్రచారాన్నీ (ప్రొపగాండా) బలప్రయోగాన్నీ తరచుగా వాడటం... మొదలైనవి. ఇది ముస్సోలిని పుణ్యమా అని ముందుకు వచ్చిన పొలిటికల్ ఐడియాలజీ. వ్యక్తులందరూ ఒకే జాతీయ సమూహంగా ఏకమవ్వాలి, వ్యక్తికంటే దేశమే గొప్పది, ఆ ఏకీకృత దేశాన్ని ఒక బలమైన కేంద్రీయ ప్రభుత్వం నడిపించాలి అనే విలువలను భూమికగా చేసుకుని ఫాసిజం పని చేసింది. ఇక మన దేశంలో దేశంలో ప్రస్తుత ఫాసిస్ట్ భావజాలం ఎవరి అధికార కాంక్షను కాపాడడానికో అర్థం చేసుకోవటం సులభమే. కానీ 'బూర్జువా', 'వలస వాదం', 'భూస్వామ్య వాదం', 'పెట్టుబడీదారీ వాదం' లాంటి పదాలను విరసం వాళ్ళు ఆంజనేయ దండకంలా యాంత్రికంగా వాడటమే తప్ప ఈ దేశంలో ఫాసిజం మౌలిక లక్షణాల్ని చెప్పడానికి ఎందుకు మొహమాటపడుతున్నారో అర్థం కాదు. కాంగ్రెస్ కాలంలో ఉన్న ఫాసిజానికి, బెంగాల్‌లో సీపీఎం కాలంలో ఉన్న ఫాసిజానికి, నేడు సంఘ్ పరివార్ శక్తుల హయాంలో ఫాసిజానికి తేడా లేదా? ఇప్పుడు ఉమర్ ఖలీద్‌కు బెయిల్ రాదు కానీ ఆశారం బాపూకు, డేరా బాబాకు బెయిల్ వస్తుంది. ఇంకో పక్క కేంద్ర గిడ్డంగి-- అనుబంధ గిడ్డంగుల విధానాన్ని మార్చివేసి 130 టెండర్లు పిలిస్తే, అందులో 110 టెండర్లు అదానీకే వస్తాయి. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడానికి చట్టాలను ఉల్లంఘించనక్కర్లేదు, పాటించాల్సిన నియమాలను మారిస్తే చాలు. అప్పుడిక ఫలితం ముందే నిర్ణయించబడిన ఆటగా మారుతుంది. 5.5 లక్షల కోట్ల విలువైన వ్యాపారం చేస్తున్న వేదాంత గ్రూప్ చైర్మన్ "దేశంలో అత్యంత క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఈ ప్రభుత్వం ఒక్కరికే (అదానీ) ధారాదత్తం చేస్తున్నది" అని స్టేట్‌మెంట్ ఇస్తే, మరుసటి రోజే ఆయన కంపెనీ మీద ఈడీ దాడులు జరిగాయి. ఇది కేవలం పెట్టుబడిదారీ విధానాన్ని కాపాడటం కోసమే కాదు. అదే అయితే కేవలం అదానీ కోసమే నియమాలు మార్చాల్సిన అవసరం లేదు. ఇప్పుడిది 'క్రోనీ కేపిటలిజం' స్థాయిని కూడా దాటేసింది. ఇంకా దీన్ని పట్టుకుని విరసం వాళ్ళు "దళారీ బూర్జువా విధానం" అని పాతచింతకాయ పచ్చడి మాటలు వాడుతునే ఉన్నారు. అసలు పెట్టుబడీదారీవిధానం అంటేనే లాబీయింగ్ ఉండితీరుతుంది. మళ్ళీ దానికి 'దళారీ' అని ఏదో అమెరికా వాళ్ళో, చైనా వాళ్ళో మన ఆర్థిక స్థితిని తారుమారు చేస్తున్నట్టు రాయడం ఏమిటి? 'యే టాటా కౌన్ రే, యే బిర్లా కౌన్ రే' అని ఎగిరిన వాళ్ళు కాస్తా ఇప్పుడు సడన్‌గా అదానీ పిక్చర్‌లోకి వచ్చేసరికి "అరేయ్! ఇదేంటి 2000 వరకు అదానీ ఎవరో తెలీదు. ఎలా పుట్టుకొచ్చాడు. ఎవరు పెంచి పోషించారు?" అని నాలుక కొరుక్కుంటున్నారు. అసలు ఇప్పుడున్న పెట్టుబడీదారీ లక్షణాన్ని సమూలంగా అర్థం చేసుకోవడంలో తడబడుతున్నారు. అలాగే ఏదో 'ఆవు' వ్యాసం లాగ "అర్ధ భూస్వామ్య--అర్ధ వలస రాజ్య సమాజంలో ఫాసిజం వస్తే ఎట్లా ఉంటుందో హిందుత్వ కార్పొరేట్ ఫాసిజంలో చూడవచ్చు" అని రాస్తారు. 'అర్ధ వలస' అంటే ఏమిటి? ఇప్పటి అదానీ మోనోపోలీని వదిలేసి మన దేశంలో అంతకంటే చిన్న సమస్య అయిన వలసవాదం గురించి ఎందుకు మాట్లాడుతున్నారు? వలసవాదం ప్రతి వెనుకబడిన దేశం లోనూ ఉంటుంది. ఎందుకంటే -- అక్కడ పెట్టుబడి ఎక్కువ అందుబాటులో ఉండదు.

# ఇంగ్లండ్ కల చెదిరింది

## ఏడో టీ20 వరల్డ్‌కప్‌తో మురిసిన ఆస్ట్రేలియా..!






మహిళల టీ20 ప్రపంచకప్ ఫైనల్లో అద్భుతం జరగలేదు. ఆరుసార్లు విజేత ఆస్ట్రేలియా జోరుకు తలొగ్గిన ఇంగ్లండ్ కప్‌ను అప్పగించింది. లార్డ్స్ మైదానంలో ఆల్‌రౌండ్ షోతో రెచ్చిపోయిన ఆసీస్ రికార్డు స్థాయిలో ఏడోసారి పొట్టి కప్‌ను ముద్దాడింది. ఆతిథ్య జట్టు నిర్దేశించిన 151 లక్ష్య ఛేదనలో బేత్ మూనీ(64), ఫొబో లిచ్‌ఫీల్డ్0(48) ఉతికేశారు. పవర్ ప్లేలోనే 62 కొట్టిన కంగారూ టీమ్.. 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. నాలుగోసారి పొట్టి కప్ ఫైనల్లో కంగుతిన్న ఇంగ్లండ్ సొంతగడ్డపై చెక్కుచెదరని రికార్డును చేజేతులా పోగొట్టుకుంది. ఐసీసీ ఈవెంట్లలో తామెంత ప్రమాదకరమో ఆస్ట్రేలియా మరోసారి చాటింది. ఫైనల్ వెళ్తే కప్ వదలేది లేదు అన్నట్టు ఆడే ఆసీస్.. ఏడోసారి టీ20 ప్రపంచకప్‌ను ఒడిసిపట్టింది. లీగ్ దశ నుంచి ఓటమెరుగని ఇంగ్లండ్‌ను సొంతగడ్డపై మట్టికరిపించిన కంగారూ టీమ్ తమ స్టయిల్లో విశ్వవిజేతగా నిలిచింది. ఆదివారం లార్డ్స్ మైదానంలో ఇంగ్లండ్‌ను బంతితో నిలువరించిన ఆస్ట్రేలియా బ్యాటతో రెచ్చిపోయింది. 151 పరుగుల మోస్తరు ఛేదనను ఆసీస్ దూకుడుగా మొదలెట్టింది. తొలి బంతినే బౌండరీకి పంపిన ఓపెనర్ జార్జియా వోల్(9)ను లారెన్ బెల్ బౌల్డ్ చేసి ఆదిలోనే బ్రేకిచ్చింది. కానీ, బిగ్ మ్యాచ్ ప్లేయర్ బేత్ మూనీ(64) ఒత్తిడికి లోనవ్వకుండా ఫొబే లిచ్‌ఫీల్డ్(48)తో కలిసి దంచేసింది. వీరిద్దరి ఉతుకుడుతో ఆసీస్ పవర్ ప్లేలో 62 పరుగులు చేసింది. శతక బాగస్ష?ామ్యం నెలకొల్పిన లిచ్‌ఫీల్డ్‌ను డీన్ బౌల్డ్ చేసింది. కానీ, అప్పటికే ఆసీస్ విజయం వాకిట నిలిచింది. ఎలీసా పెర్రీ(13 నాటౌట్) జతగా లాంఛనం ముగించాలనుకున్న మూనీ ఎల్బీగా వెనుదిరిగింది. గార్డ్‌నర్(5 నాటౌట్) బౌండరీతో ఆసీస్ ఏడు వికెట్లతో విజయం సాధించింది.

**బ్రంట్ అర్ధ శతకంతో**

టాస్ ఓడిన ఇంగ్లండ్‌కు ఫైనల్లో శుభారంభం దక్కలేదు. ఓపెనర్ అమీ జోన్స్(6)ను ల్యూసీ హామిల్టన్ ఔట్ చేయగా.. డేంజరస్ డాని వ్యాట్ హెడ్గే(8) సైతం విఫలమైంది. టపటపా రెండు కీలక వికెట్లు పడిన వేళ.. కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్(58 నాటౌట్) బాధ్యతగా ఆడింది. ఒత్తిడిలోనూ ధనాధన్ ఆడిన అలీసే క్యాప్సే(23) ఆసీస్ బౌలర్ల లయను దెబ్బతీసింది. అయితే.. గార్డ్‌నర్ వేసిన 9 ఓవర్లో క్యాప్సే 6, 4, 4 తో 16 రన్స్ పిండుకోగా స్కోర్ 60 దాటింది. అదే విధంగా ధాటిగా ఆడే క్రమంలో మొలినెక్స్ వేసిన బంతిని స్కూప్ చేయబోయి క్యాప్సే బౌల్డయ్యింది. ఆ షాక్ నుంచి తేరుకునేలోపే హీథర్ నైట్(2) వికెట్ల ముందు దొరికిపోయింది. అంతే.. ఇంగ్లండ్ కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయి. చూస్తుండగానే నాలుగు వికెట్లు పడినా.. కెప్టెన్ బ్రంట్ పట్టువదల్లేదు. ఫ్రెయా కెంప్(44 నాటౌట్)తో కలిసి ఇన్నింగ్స్ నిర్మించింది. తొలుత సింగిల్స్, డబుల్స్ తీసిన కెంప్ కాస్త కుదురుకున్నాక బౌండరీలతో స్కోర్ వేగం పెంచింది. సథర్‌లాండ్ ఓవర్లో తను రెండు ఫోర్లు బాదగా స్కోర్ వందకు చేరింది. ధాటిగా ఆడి 37 బంతుల్లో హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిందీ జంట. మొలినెక్స్ వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో కెంప్ స్ట్రెయిట్ సిక్సర్‌తో ఆతిథ్య జట్టు 4 నష్టానికి 150 పరుగులు చేయగలిగింది.

## స్పోర్ట్స్

# క్వార్టర్ ఫైనల్లో జకోవిచ్.. ఫెదరర్ ఆల్‌టైమ్ రికార్డు బద్ధలు..!



వింబుల్డన్‌లో నొవాక్ జకోవిచ్ జోరు చూపిస్తున్నాడు. పురుషుల సింగిల్స్‌లో అతడు క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టాడు. ఆదివారం హోరాహోరీగా జరిగిన ప్రీ-క్వార్టర్స్ పోరులో రోమన్ సఫీల్లిన్(రష్యా)ను చిత్తు చేశాడు. ఈ విక్టరీతో టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెదరర్(=శీస్త్రవతీ ఖీవసవతీవతీ) ఆల్‌టైమ్ రికార్డును బద్ధలు కొట్టాడు జకో. వింబుల్డన్‌లో 106వ విజయంతో ఫెదరర్‌ను అధిగమించాడీ సెర్బియా స్టార్. ఏడుసార్లు వింబుల్డన్ ఛాంపియన్ జకోవిచ్ ఈసారి చెలరేగిపోతున్నాడు. 25వ గ్రాండ్‌స్లామ్‌పై గురి పెట్టిన జకో.. పురుషుల సింగిల్స్‌లో క్వార్టర్స్ చేరుకున్నాడు. రోమన్ సఫీల్లిన్(రష్యా) నుంచి గట్టి పోటీ ఎదురైనా చివరకు.. 7-6(6), 6-3, 3-6, 6-3తో గెలుపొందిన అతడు ఫెదరర్ పేరిట ఉన్న అత్యధిక విజయాల(105) రికార్డును తన వశం చేసుకున్నాడు. ఆదివారం సెంటర్ కోర్టులో రోమన్‌ను ఓడించడం ద్వారా ఈ మాజీ విజేత ఈ గ్రాస్ కోర్టు టోర్నీలో 106వ విజయం నమోదు చేశాడు. ఓపెన్ ఎరాలో ఆల్ ఇంగ్లండ్ క్లబ్‌లో ఇన్నేసి విక్టరీలు సాధించిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు.

# నీల్ చుట్టూ 'ఐదు'.. మరి డైరెక్టర్ ప్లాన్ ఎలా ఉందో..







పాన్ ఇండియా డైరెక్టర్ ప్రశాంత్ నీల్.. కేజీఎఫ్, సలార్ వంటి భారీ విజయాల తర్వాత ఆయన చేసే ప్రతి సినిమా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం ఆయన చేతిలో ఉన్న ప్రాజెక్టులు, వినిపిస్తున్న కొత్త కాంబినేషన్ల వార్తలు చూస్తుంటే.. ప్రశాంత్ నీల్ చుట్టూ ఏకంగా ఐదు సినిమాలు తిరుగుతున్నాయనే చర్చ జోరుగా సాగుతోంది. అయితే వాటిలో ఏది ముందుగా పట్టాలెక్కుతుంది? డ్రాగన్ తర్వాత ఆయన అడుగు ఎటు పడుతుంది? అన్నదే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.ప్రస్తుతం ప్రశాంత్ నీల్ పూర్తి దృష్టి జూనియర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతున్న డ్రాగన్ చిత్రంపైనే ఉంది. భారీ యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఆ సినిమా షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. దేశభక్తి అంశాలను యాక్షన్ తో మిక్స్ చేస్తూ తెరకెక్కిస్తున్న ఆ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా విడుదల తర్వాత మరోసారి నీల్ మార్క్ మాస్ ప్రెజెంటేషన్ ఎలా ఉండబోతుందో చూడాలని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.

అయితే డ్రాగన్ పూర్తయ్యాక ప్రశాంత్ నీల్ ఏ సినిమా మొదలుపెడతారన్న అంశం చర్చనీయాంశమైంది. ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన రెండు భారీ ప్రాజెక్టులు ఆయన ముందున్నాయి. అందులో మొదటిది ప్రభాస్ తో చేయనున్న సలార్ పార్ట్-2: శౌర్యాంగ పర్వం. ఫస్ట్ పార్ట్ ముగిసిన విధానం కారణంగా రెండో భాగంపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. దీంతో సినిమాను వీలైనంత త్వరగా ప్రారంభించే అవకాశాలున్నాయని టాక్ వినిపిస్తోంది.మరోవైపు యష్ తో తెరకెక్కనున్న కేజీఎఫ్ చాప్టర్-3 కూడా ప్రశాంత్ నీల్ లైనప్ లో ఉంది. ఆ సినిమాకు సంబంధించిన స్టోరీ లైన్ రెడీ అయిందని, సరైన సమయం కోసం వేచి చూస్తున్నారనే ప్రచారం సాగుతోంది. కేజీఎఫ్ ఫ్రాంచైజీకి ఉన్న క్రేజ్ వల్ల ఆ చిత్రాన్ని కూడా భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇక అఫీషియల్ గా ప్రకటించని మరో మూడు ప్రాజెక్టుల గురించే ప్రస్తుతం ఎక్కువ చర్చ జరుగుతోంది.టాలీవుడ్ కు చెందిన ఇద్దరు స్టార్ హీరోలతో ప్రశాంత్ నీల్ చర్చలు జరుపుతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే బాలీవుడ్ నుంచి కూడా ఓ ప్రముఖ హీరోతో వర్క్ చేస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే ఆ కాంబోలపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఇవన్నీ ప్రస్తుతం రూమర్లుగా ఉన్నాయి. నీల్ ముందు ఒకవైపు సలార్ పార్ట్-2, మరోవైపు కేజీఎఫ్ చాప్టర్-3, ఇంకోవైపు టాలీవుడ్ స్టార్ హీరోలతో అవకాశాలు,

మరోపక్క బాలీవుడ్ ప్రాజెక్టు.. ఇలా మొత్తం ఐదు సినిమాల చర్చ ఆయన చుట్టూ తిరుగుతోంది.ప్రశాంత్ నీల్ ఇప్పటివరకు కథకు, పాత్రలకు ఇంపార్టెన్స్ ఇస్తూ తన సినిమాలను ప్లాన్ చేస్తూ వచ్చారు. అందుకే ఆయన తదుపరి నిర్ణయం ఎలా ఉంటుందన్న ఆసక్తి కనిపిస్తోంది. డ్రాగన్ తర్వాత ముందుగా ప్రభాస్ తో సలార్ పార్ట్-2ను ప్రారంభిస్తారా? లేక కేజీఎఫ్-3కి ప్రాధాన్యం ఇస్తారా? లేదా ఊహించని కొత్త కాంబోను ప్రకటిస్తారా? అన్న ప్రశ్నలకు సమాధానం రావాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com